ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు





# నేడే మున్సిపల్.. ఫలితాలు



కొద్ది గంటల్లో ఫలితాలు వెల్లడి...

తేలనున్న నేతల భవితవ్యం..

చేజారకుండా జాగ్రత్తలు..

తగ్గేదే లే అంటున్న రాజకీయ నాయకులు..

ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు....

రెండు రౌండ్లల్లో వెల్లడి కానున్న ఫలితాలు...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది.. రెండు జిల్లాల అధికార యంత్రాంగం ఆ కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేసింది. మొత్తం ఫలితాలను రెండు రౌండ్లలో పూర్తిచేసేలా అధికారులు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ లను లెక్కించిన తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఆయా అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లకు ఇప్పటికే పాస్ లను అందజేశారు. పాస్ ఉన్న ప్రతి ఒక్కరు 7 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. వివిధ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రంలోకి రాగానే కౌంటింగ్ ప్రక్రియను ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారు.

**రెండు రౌండ్ల లోనే కౌంటింగ్ పూర్తి....**

2వ పేజీలో...




ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కొన్ని గంటల్లో వెలువడనున్నాయి. రాజకీయ నాయకుల భవితవ్యం కొద్ది గంటల్లో తేలనుంది. పోలింగ్ పూర్తయిన క్షణం నుండి రాజకీయ నాయకులు లెక్కలు వేసుకోవడంలో నిమగ్నమయ్యారు. కూడికలు తీసివేతలలో బిజీబిజీగా గడిపారు. మరో వైపు గెలిచిన అభ్యర్థులు చేజారి పోకుండా నేతలు జాగ్రత్త పడుతున్నారు. మ్యాజిక్ ఫిగర్ కు అటు ఇటుగా ఉంటే తమ పార్టీ నుంచి గెలిచిన అభ్యర్థులు ఎటువంటి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. దీనివలన అక్కడక్కడ క్యాంపులు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేశారు. పోటీలో నిలిచిన అభ్యర్థులందరినీ ఒకచోట భద్రపరిచే విధంగా నేతలు ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ సజావుగా పూర్తిచేసేలా రెండు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు,సత్తుపల్లి మున్సిపాలిటీలతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలు, కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికలు జరిగిన విషయం విదితమే..




2వ పేజీలో...



## ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి అధికారుల అక్రమాలు..?

### రైతన్నల పాలిట శాపంగా మారిన ఐకేపీ సిబ్బంది..?

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఇష్టారాజ్యం...?

ట్రాక్టర్ల టక్కు షీట్స్ డబ్బులు గోల్మాల్..?

కిరాయి డబ్బుల జాడెక్కడ అంటూ ఆవేదన....

రెండేళ్లుగా మొండి చెయా చూపిస్తున్న అధికారులు...

అయోమయంలో మండల రైతులు, ట్రాక్టర్ల యజమాన్యలు...

డబ్బులు ఇప్పించండని వేడుకోలు...

కొణిజర్ల, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఐకెపి అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహరించి పలు అక్రమాలకు పాల్పడి లక్షల రూపాయలను దండుకొని జేబులు నింపుకున్న దౌర్భాగ్య దుస్థితి ఆలస్యంగా మండలంలో వెలుగులోకి వచ్చింది ... ఇంట్లో దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడు అనే చందంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని తామే అన్నట్టుగా ఐకెపి అధికారులు వ్యవహరించి చివరకు రైతన్నలకు ,ట్రాక్టర్ యజమానులకు కుచ్చుటోపి పెట్టి యమ దర్జాగా లక్షల పోగేసుకొని ఏమీ తెలియనట్టు నటిస్తున్న అధికారుల వ్యవహార శైలి పై వార్త కథనం...




వివరాలు లోపలి పేజీల్లో...

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ఉమ్మడి జిల్లాలో సమ్మె విజయవంతం**

మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యమై సార్వత్రిక కు పిలుపులో బాగంగా ఉమ్మడి జిల్లాలో సమ్మె విజయవంతం అయ్యింది..ఈ సందర్భంగా కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి ప్లాన్ ప్రకారంగా బ్రిటిస్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ సంపన్నులకు ఊడిగం చేసే నాల్గు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలుగా చేస్తున్నాడని అన్నారు... భారత రాజ్యాంగంలో కార్మిక శాఖ ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ కేంద్రం ఏకీకృత విధానం పేరుతో కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందని అన్నారు.. పని గంటలు పెంచడం, యూనియన్లు పెట్టకుండా కార్మిక సంఖ్య ను పెంచడం, వేతనాల పెంపు యాజమాన్యాల దయ దక్ష్యన్యాల పై ఆధారపడేటట్లు చేయడం, పి ఎఫ్, ఇ ఎస్ ఐ లాంటివి అడిగే అవకాశం లేకుండా చేయడం లేబర్ కోడుల్లో ఉన్న పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అని తెలిపారు.

# నేడే మున్సిపల్ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి..

ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులు ఉండగా వీటిలో ఇప్పటికే ఒక వార్డు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా గెలుచుకోగా మిగిలిన 31 వార్డుల ఓట్ల లెక్కింపు చేపడతారు.మొదటి రౌండులో 1 నుంచి 16 వార్డులు ఓట్ల లెక్కింపు పూర్తి చేయనుండగా, రెండో రౌండ్లో 17 నుంచి 32 వ వార్డు వరకు లెక్కిస్తారు. దాదాపు మధ్యాహ్నం వరకు ఓట్ల లెక్కింపును పూర్తిచేసేలా అధికారులు ఏర్పాటు చేశారు. వైరాలో 20 వార్డులకు గాను ఒక్కొక్క రౌండ్ లో 10 వార్డుల ఓట్ల లెక్కింపు చేపడతారు. సత్తుపల్లిలో 23 వార్డులు ఉండగా మొదట రౌండ్ లో 12 వార్డులు రెండో రౌండ్లో 11 వార్డులను లెక్కిస్తారు. కల్లూరులో ఉన్న 20 వార్డులను రెండు భాగాలుగా విభజించి ఒక్కొక్క రౌండ్ కి 10 వార్డుల చొప్పున ఓట్ల లెక్కింపు చేపడతారు. మధిర మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా 11 వార్డులు చొప్పున రెండు రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపడతారు. వీటితోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ లో 60 వార్డులు ఉండగా ఒక్కొక్క రౌండ్ లో 30 వార్డుల చొప్పున ఓట్ల లెక్కింపును చేపడతారు. ఇల్లందులో 24 వార్డులు ఉండగా మొదటి రౌండ్ లో 12 వార్డులు రెండో రౌండ్లో మరో 12 వార్డులను లెక్కిస్తారు. అశ్వరావుపేటలో 22 వార్డులు ఉండగా ఒక్కొక్క రౌండ్ కు 11 వార్డులు చొప్పున ఓట్ల లెక్కింపు పూర్తి చేస్తారు.

**లెక్కింపు ఇలా.....**

కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులను వారికి సంబంధించిన ఏజెంట్లను అనుమతిస్తారు. ముందుగా లెక్కింపు చేసే వార్డులకు సంబంధించి అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ లను ఓపెన్ చేసి వాటిని అభ్యర్థులకు ఏజెంట్లకు చూపిస్తూ లెక్కిస్తారు. ఆ తర్వాత వార్డుకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లను తీసుకువచ్చి అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలో బాక్సు ల సీల్ ను ఓపెన్ చేస్తారు. ఆ తర్వాత వార్డుకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు మొత్తం ఓట్లను ఒక డ్రమ్ములో పోసి 50 ఓట్ల చొప్పున కట్టలు కడతారు. ఆ తరువాత అవార్డులో ఎంతమంది అయితే పోటీ చేస్తారో వారికి సంబంధించిన వేరువేరు బాక్సులను ఏజెంట్లు ముందు ఏర్పాటుచేసి ఒక్కొక్క ఓటును ఓపెన్ చేసి ఏ గుర్తుకు వేశారో దానిని ఏజెంట్ కు చూపించి సంబంధిత బాక్సులో వేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఎవరికి ఎన్ని వచ్చినాయి అనేది లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు.

**మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు.

కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహ మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గణపురం మండలంలోని ప్రసిద్ధ



కోటగుళ్లను నేడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుడి ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు (బందోబస్తు) పై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

### 3 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించబడిన ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ఓట్ల లెక్కింపును పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా ప్రాంగణంలోని మిని ఫంక్షన్ హాలులో మొత్తం 10 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌కు ఒకరేసి 10 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. అదనంగా కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షి చేందుకు 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, అలాగే ఇతర సహాయక సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపును మొత్తం 3 రౌండ్లలో పటిష్ట పర్యవేక్షణ, వీడియో గ్రఫి మధ్య నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రౌండ్ అనంతరం ఫలితాలను స్పష్టంగా ప్రకటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి అధికారుల అక్రమాలు....?

మొదటి పేజీ తరువాయి..

పొట్ట కూటికోసం ఆరుగాలం ఎండనకా, వాననక రెక్కలు అరిగేలా కష్టం చేసి తీరా కాలం కలిసొచ్చి పంట పండించినా, అది అమ్ముకోయే సరికి దళారుల ఉచ్చులో పడి అడ్డెక్కో పావుశేరుకో అమ్మవలసిన దుస్థితి రైతన్నలకు నేడుదాపరించింది. ఇట్టి దళారీల దోపిడీని కట్టడి చేసే సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేసి రైతుల నుండి దాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలుకు శ్రీకారం చుట్టి ఐకేపీ ద్వారా సంఘాలు,వ్యవసాయ శాఖ, డిసిఎంఎస్ ద్వారా సంబందిత అధికారుల పర్యవేక్షణతో ఆయా మండలాల పరిధిలో గల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినారు. ఇలా కొనుగోలు చేసిననంతరం అధికారులుసిబ్బంది నిర్ణయించిన మిల్లర్లకు లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలించడం ప్రతీ ఏటా జరుగుతున్న తంతే. ఐతే ఇలా కొనుగోలు చేసిన దాన్యాన్ని మిల్లర్లకు చేర్చే ట్రాన్స్పోర్ట్ వ్యవహారాన్ని పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆయా జిల్లాల పరిధిలో గల లారీ యూనియన్ ఆధ్వర్యంలో గుత్తేదారులు కాంట్రాక్టుకు తీసుకొని నిర్వహించడం జరుగుతుంది, అనంతరం మిల్లర్లకు చేరవేసిన దాన్యానికి సంబందించిన లారీ లేదా ట్రాక్టర్లకు ట్రక్కు పట్టి (రసీదు) ను ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గరే ఐకేపీ ద్వారా విఓలు ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఇచ్చిన రసీదులను ఆయా ట్రాక్టర్ యజమానులు తీసుకెళ్లి సంబందించిన కాంట్రాక్టు లారీ ఆఫీసులో చూపిస్తే వాళ్ళు అట్టి రసీదును బట్టి డబ్బులు ఇచ్చేవారు. కానీ గత నిరుడు, ఈఏడు కూడా కొణిజర్ల మండలంలో రైతుల దాన్యాన్ని ఐకేపీ



ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ట్రాక్టర్ల ద్వారా ఆయా రైస్ మిల్లులకు తోలిన దాన్యానికి సంబందించిన ట్రక్కు షీట్ పట్టీలను ఐకేపీ సిబ్బంది ఆయా రైతులు, ట్రాక్టర్ యజమానులకు ఇవ్వకుండా వారి దగ్గరే అంటి పెట్టుకొని ముందు మీరు మేము చూయించిన మిల్లులకి దాన్యాన్ని తోలుకొని వెళ్ళండి మేము రైస్ మిల్లువారికి ఫోను చేసి చెప్తాని పంపించి, అనంతరం ధాన్యం దిగుమతైన తరువాత ఆయా మిల్లర్లు వే బ్రిడ్జి కాటా రసీదు ఇచ్చి, ట్రక్కు షీట్స్ ఇవ్వకుండా వట్టి చేయి చూపడంతో , తమ ట్రాక్టర్ల ద్వారా తోలిన దాన్యానికి రావాల్సిన కిరాయి డబ్బులు ఒక్క పైసా కూడా పౌరసరఫరాల ద్వారా కాంట్రాక్టుకు తీసుకున్న లారీ ఆఫీస్ గుత్తేదారులు రైతులకు ఇవ్వలేదని ఆవేదనతో వాపోతున్నారు. నిరుడు సంగతి వదిలేసినా ప్రస్తుతం అనగా ఈ సంవత్సరం కొణిజర్ల మండలంలో ఆయా గ్రామాల్లో 11ఐకేపీ కేంద్రాలు, 1పిఏసిఎస్, 1డీసీఎంఎస్ వారి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లర్లకు సుమారు 1219 మంది రైతులు పండించినధాన్యం 15209 క్వింటాళ్ల పై చిలుకు నేరుగా ఆయా గ్రామాల నుండి ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులకు తరలించి దిగుమతి చేయడం జరిగింది. ఇట్టి దాన్యానికి సంబందించిన ఎగుమతి కిరాయి ట్రక్కు షీట్స్ పట్టీ లను కొన్ని ఐకేపీ ధాన్యం సెంటర్ల సిబ్బంది నేరుగా ఆయా రైతులకు ఇవ్వగా, కొన్ని ఐకేపీ సెంటర్ల వారు మాత్రం తమ వద్దే ఉంచుకొని రైతులకు మొండి చేయి చూపినారని బహిరంగానే చెప్తూ, రైతుల కష్టాన్ని ఐకేపీ అధికార సిబ్బంది దోచుకున్నారేమోనని..? వాళ్ళు చేసిన మోసాన్ని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా వీరిలో కొందరు రైతులు, ట్రాక్టర్ యజమానులు ఒక్కరే ఉండగా, మరికొందరు రైతులు వారి ధాన్యం తోలిన కిరాయి కట్టదంతో, వారిపై అదనపు భారం పడి ఇంకాస్త అప్పుల్లోకి నెట్టిన దుఃఖస్థితి దాపరించింది.దీనికి గల ప్రధాన కారణం సంబందిత అధికారులు పర్యవేక్షణలోపమేననే విమర్శ లేకపోలేదు.ఇట్టి విషయమై సంబందించిన అధికారులు తక్షణమే స్పందించి ఐకేపీ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తోలి దిగుమతి చేసిన ట్రక్కు షీట్ గోలోమాల్ వ్యవహారాన్ని క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిగ్గు తేల్చి రైతులు ట్రాక్టర్ యజమానులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

**ఎంక్వయిరీ చేస్తా..ఐకేపీ ఏపీఎం**

ఇట్టి విషయమై స్థానిక కొణిజర్ల మండల ఐకేపీ ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు ను వివరణ కోరగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన రైతుల ధాన్యం బస్తాలకు సంబందించిన ట్రక్కు షీట్స్ అందరికి ఇచ్చారనే సమాచారం ఉన్నది. మరో సారి అన్ని ఐకేపీ సెంటర్లలో రైతులకు ఇవ్వవలసిన ట్రక్కు షీట్స్ పెండింగ్ ఏమైనా ఉన్నాయా లేదా రైతులకు పూర్తి స్థాయిలో ఇచ్చారా అనేది మరోసారి ఎంక్వయిరీ చేస్తానని, ఎక్కడైనా రైతులకు ఇవ్వకుండా ఐకేపీ సిబ్బంది దగ్గరే ఉంటే మాత్రం ఇప్పించి రైతులకు, ట్రాక్టర్ యజమానులకు అందేలా చూసి న్యాయం చేస్తానని తెలిపారు.

## నేడు బయ్యారంలో శంకర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 12.



బయ్యారం మండల కేంద్రంలో నేడు బయ్యారం గ్రామపంచాయతీలో తినేత్రి ఫౌండేషన్,శంకర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గుగులోత్ శాంతి తెలిపారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారు అలాగే క్యాన్సర్ వ్యాధి బాధితులకు ఉచిత పరీక్షలు నిర్వహించబడునన్నారు.ఈ సందర్భంగా బయ్యారం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే డాక్టర్లు వస్తున్నందున ప్రజలు ఈ ఉచిత మెగా క్యాంప్ ని ఉపయోగించుకోగలని సర్పంచ్ ప్రజలను కోరారు.

## కబడ్డీ జట్టులో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన ఐదుగురు

### రాష్ట్రంలో మండల ప్రతిభను చాటాలి

### ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

రాష్ట్ర స్థాయిలో నేలకొండపల్లి మండల సత్తాను చాటాలని ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైన ఐదుగురుకు గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. షీల్డ్స్ సాధించిన క్రీడాకారులు



అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ సీఎం కప్ మండలం, డివిజన్, జిల్లాలో నేలకొండపల్లి ప్రతిభ ను పెంచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నెల 23.24 తేదిలలో నారాయణఖేడ్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రవీణ్, గోపికృష్ణ. అజయ్. గోపి, వినయ్ లు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయి కప్ ను మండలంకు తీసుకరావాలని ఆయన చెప్పారు. క్రీడాకారులకు ఆయన పలు సూచనలు చేసి, విజయం సాధించేందుకు సహకరించిన పీడీ, పీఈటీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీడీ, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం విడనాడాలి

### పవర్ జేఏసీ నాయకులు డిమాండ్

*కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబోయే విద్యుత్ సంస్థల ప్రైవేటికరణ బిల్లు కు వ్యతిరేకంగా గురువారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేర కు నిరసన వ్యక్తం చేశారు.జిల్లా ఎస్ ఈ కార్యాలయం వద్ద భోజన విరామ సమ యంలో నిరసన,ధర్నా కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు పాల్గొని విద్యుత్ సంస్థల ప్రైవేటి కరణకు వ్యతిరేకంగా ప్రసంగించి కార్మికులు,సామాన్య ప్రజలు,రైతులకు జరిగే నష్టాలను కార్మికులకు వివరించా రు.ఈ నిరసన కార్యక్రమం లో పవర్ జేఏసీ నాయకులు టీ.శేషగిరిరావు, ఎం. సత్యనారాయణ రెడ్డి, వై.వి.ఆనంద్ కుమార్, నాగమల్లేశ్వరావు, ఎం.ప్రసాద్, ముడిక శ్రీనివాస్,ఖాదర్ బాబు, నాగేశ్వరా వు ఏ ఈ రామకృష్ణ, నరేష్, కృపాకర్, మురళి,కార్మికులు, అధికారులు,మహిళాకార్మికులు, ఆర్టిజన్స్, అన్ మ్యాన్డ్ కార్మికు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంత రం ఖమ్మం జేఏసీ నాయకులు ఎస్ ఈ కి డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందజేశారు.




## హైదరాబాదులో దుమ్ముగూడెం యువకుడు

*ఆత్మహత్య దుమ్ముగూడెం . ప్రభాతవార్త*

దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బిళ్ళకుర్తి పవన్ కళ్యాణ్ (24) అనే యువకుడు హైదరాబాదులో ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడు పవన్ ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు తాను నివాసం ఉండే రూమ్ లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు విషయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు స్నేహితులు సమాచారం అందించారు దీంతో మృతుడు పవన్ కుటుంబ సభ్యులు హైదరాబాద్ వెళ్లారు హైదరాబాద్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పటల్లో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు ఇలా ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని దుమ్ముగూడెం గ్రామస్తులు అతని స్నేహితులు శోకసముద్రంలో మునిగి కన్నీరు మున్నీరయ్యారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం...

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

గురువారం తెల్లవారుజామున సుమారు 4:30గంటలకు వేల్పుల వెంకటేశ్వరరావు (48) అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ ఆంబోజు ముత్తయ్య తో కలిసి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 04 ఎఫ్జే 1913 గల దానిపై వరిగడ్డి వేసుకొని పెనుబల్లి నుంచి పెనగడప వైపు వస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ ముత్తయ్య ట్రాక్టర్ నడుపుకుంటూ వేల్పుల వెంకటేశ్వరరావు అతని ఎడమవైపు కూర్చోగా



ఇంటి వద్ద నుండి కొత్తగూడెం గడ్డి అమ్మటానికి వెళుతుండగా మార్గమధ్యంలో రాంపురం గ్రామ దగ్గరకు రాగా సుమారు ఈరోజు ఉదయం 5:30గంటల సమయంలో ట్రాక్టర్ వెనకాల వస్తున్న టిప్పర్ లారీ నెంబర్ టీజీ 28 టీ 2337 గల లారీ బొగ్గులోడుతో వస్తున్న లారీని దాని డ్రైవరు లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ట్రాక్టర్ వెనకాల ఢీ కొట్టాడు. దింతో వేల్పుల వెంకటేశ్వరరావు రోడ్డుపై పడిపోగా టిప్పర్ లారీ అతనిపై వెళ్లగా అతనికి బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినాడు. టార్చర్ డ్రైవర్ కు పొత్తికడుపులో చాతికి, ఇతర చోట్ల దెబ్బలు తగిలినాయి..ట్రాక్టర్ డ్రైవర్ ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేల్పుల వెంకటేశ్వరరావు కి తలకు, నడుముకు భాగాలలో బలమైన దెబ్బలు తగలడం వల్ల అక్కడికక్కడే చనిపోయినాడు. ఈ ఆక్సిడెంట్ కారణమైన వనమా నగర్ గ్రామానికి చెందిన టిప్పర్ లారీ డ్రైవర్ పూనెం చెందు పై మృతుడి కొడుకు వేల్పుల గోపాలకృష్ణ కొత్తగూడెం టూ టౌన్ లో ఫిర్యాదు చేసారు. దీనిపై సిఐ ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

*కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సం ఘటన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.గోవింద్రాలకు చెందిన భూక్య రవి (36) తమ పశువులను తోలుకొని పండితాపురం నుండి గోవింద్రాలకు వెళ తుండగా పండితాపురం బైపాస్ రోడ్డు సమీపంలో ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొం ది.దీంతో భూక్య రవి, అదే గ్రామానికి చెందిన బానోతు చిన్న తీవ్రంగా గాయ పడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమి త్తం స్థానికులు ఖమ్మం వైద్యశాలకు తరలించారు.వారిలో చికిత్స పొందుతూ రవి మృతి చెందాడు.ఈ సంఘటన వివ రాలను పేర్కొంటూ మృతుని భార్య భూక్య శాంతి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రమాదానికి కారకుడైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలి పారు.




## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హరిలాల్ మృతి

*జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*

మండల పరిధిలోని బేతాళపాడు గ్రామపంచాయతీ పంతులు తండా గ్రామానికి చెందిన ధారావత్ హరిలాల్ (37) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషాద ఘటన గ్రామస్తులను కలచివేసింది. జూలూరుపాడు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారావత్ హరిలాల్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిన ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. రోజువారి విధుల్లో భాగంగానే జనవరి నెల 15న పాల్వంచ ఆసుపత్రిలో విధులు పూర్తి చేసుకుని స్వగ్రామం పంతులు తండాకు తిరిగి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. రాత్రి సమయంలో మాచినేనిపేట గ్రామం వరకు రాగానే అదే గ్రామానికి చెందిన వీరబాబు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వేగంగా, అజాగ్రత్తగా వచ్చి హరిలాల్ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హరిలాల్ తీవ్ర గాయాల పాలయ్యాడు. హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హరిలాల్ మృతి చెందాడు. మృతుని భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*

మండల పరిధిలోని వినోబానగర్ గ్రామం సమీపంలో బుధవారం రాత్రి ఆగి ఉన్న టిప్పర్ను వెనకనుంచి ద్విచక్ర వాహదారుడు ముసాకి దేవా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



ఎస్సై బాదావత్ రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చత్తీస్గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా కుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ముసాకి దేవా వారం రోజుల క్రితం పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో నివాసం ఉండే తన అన్న నందు ఇంటికి వచ్చాడు. కొద్ది రోజుల తర్వాత ఏన్కూరు మండలం బురద రాఘవపురం గ్రామంలో కూలి పనులు చేసుకుంటున్న తమ బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి బుధవారం సాయంత్రం ఉల్వనూరు నుంచి బురద రాఘవాపురం గ్రామానికి ద్విచక్ర వాహనంపై దేవా వెళ్ళాడు. అనంతరం ఉల్వనూరు గ్రామానికి తిరుగు ప్రయాణంలో మార్గం మధ్యలో వినోబానగర్ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనకనుంచి ప్రమాదవశాత్తు ఢీకొట్టాడు. ప్రధాన రహదారి పక్కన టిప్పర్ వాహనాన్ని ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయంలో నిలిపి ఉంచడంతో ప్రమాదానికి కారణమైంది. మృతుని సోదరుడు ముసాకి నందు ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష రూ.1.45 లక్షల నష్టపరిహారం విధింపు

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

చెక్కు బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు నష్టపరిహారం, జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్) బి. రవికుమార్ గురువారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం... సుజాతనగర్ మండలం లక్ష్మీ ్మదేవిపల్లి తండా గ్రామానికి చెందిన గుగులోత్ ఇరాని వద్ద అదే గ్రామానికి చెందిన భూక్య మంగీలాల్ 2014 మే 15న కుటుంబ అవసరాల నిమిత్తం రూ.1,00,000 అప్పుగా తీసుకుని ప్రామిసరీ నోట్ రాసి ఇచ్చాడు. అప్పు తిరిగి చెల్లించకపోవడంతో, 2015 సెప్టెంబర్ 8న రూ.1,00,000 కు సంబంధించిన చెక్కును ఇచ్చాడు. అయితే, ఆ చెక్కును బ్యాంకులో సమర్పించగా "ఫండ్స్ ఇన్సఫిషియంట్" కారణంగా తిరస్కరించబడింది. అనంతరం లాయర్ ద్వారా నోటీసు పంపినప్పటికీ నిందితుడు డబ్బులు చెల్లించలేదు. దీంతో ఫిర్యాదుదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు సాక్ష్యాధారాలు, పత్రాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన అనంతరం నిందితుడిపై ఆరోపణలు రుజువయ్యాయని నిర్ధారించింది. ఈ మేరకు నిందితుడికి ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.1,50,000 చెల్లించాలని ఆదేశించింది. ఇందులో రూ.1,45,000 ఫిర్యాదుదారికి నష్టపరిహారంగా, రూ.5,000 జరిమానాగా రాష్ట్రానికి చెల్లించాలని కోర్టు పేర్కొంది. ఫిర్యాదు దారు తరఫున న్యాయవాది లక్కినేని వెంకట దుర్గారావు వాదించారు.

## పెన్షనర్ల సమస్యల పట్ల అసెంబ్లీలో మాట్లాడుతా

### - నా వంతు సహాయ సహకారాలు అందిస్తా

### - ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు




భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :
భద్రాచలంలోని కూనవరం రోడ్డు పెన్షనర్స్ భవన్ నందు గురువారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా డి.ఎస్.నకారా జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భద్రాచలం యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా యూనిట్ సభ్యులు పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనిట్ అధ్యక్షులు జి.భూషణరావు అధ్యక్షత వహించగా.. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు, ఈ జి ఆర్ వేస్లీ,కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు భద్రాచలం ఎస్ టి ఓ, సుభద్ర, గొల్ల భూపాతి రావు, డా.సుబ్బారాజు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం డి ఎస్ నకారా చిత్రపటంకు పూలమాలలు వేసి మృతి చెందిన పెన్షనర్ల పట్ల 1నిమిషం మౌనం పాటించి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ... నేను కూడా ఒక మాజీ ఉద్యోగినేని పెన్షనర్ల సమస్యలు నాకు తెలుసునని,పెన్షనర్ల కు రావలసిన డి.ఎ ఎరియర్ బకాయిలంతా కూడా ప్రభుత్వం ద్వారా ఇప్పించుటకు నా వంతు కృషి చేస్తానని అసెంబ్లీలో మాట్లాడతానని,నా వంతుగా పెన్షనర్ భవనానికి సహాయ సహకారాలు అందిస్తానని,ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెడతానని భద్రాచలం యూనిట్ వారికి తెలియజేశారు.యూనిట్ కార్యదర్శి, కే. మధుసూదన్ రావు,యూనిట్ తరపున సంపూర్ణ కార్యదర్శి నివేదిక సమర్పించారు. తదుపరి ఆర్థిక కార్యదర్శి ఎస్. హనుమంతరావు గడిచిన వార్షిక ఆర్థిక నివేదికను యూనిట్ సభ్యుల ముందు ఉంచి ఆమోదింప చేశారు. కార్యక్రమం చివరిలో యూనిట్ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానింపజేశారు. ప్రతి సంవత్సరం లాగానే సుమారు పదిమంది పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు ఎన్.ఎస్ హాజరయ్య,అసోసియేట్ అధ్యక్షులు, జి వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,మాణిక్యకుమారి ఉపాధ్యక్షురాలు ఐ.అనసూయ,జిల్లా కౌన్సిల్ మెంబర్ సిహెచ్.వి నరసింహం, జిల్లా సభ్యులు కృష్ణారావు, రామ లింగయ్య యూనిట్ సభ్యులు వై.బిక్షం,జి.తులసీదాస్ టీ.పాపయ్య, కృష్ణమూర్తి, ఖాన్ ఈ కార్యక్రమం లో పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఐటిసికార్మిక సంఘాల నిరాహార దీక్ష




**సారపాక ,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మద్దతు గా ఐ టి సి పి ఎస్ పి డి గేటు ముందు గురువారం అన్ని కార్మిక సంఘాలు కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమం ను ఐఎన్టీయూసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మారం వెంకటేశ్వర రెడ్డి, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్,సిఐటియు జిల్లా నాయకులు ఏజె రమేష్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని వాటి వల్ల కార్మికులకు తీవ్ర నష్టం చేకూరుతుందని అన్నారు. తక్షణమే ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల కు వ్యతిరేకంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ దీక్షలో గుర్తింపు సంఘాల అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదు రామకోటిరెడ్డి, సెక్రటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డి, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, బిఆర్ టియు నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, అజీమ్,టీఈయు నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలి



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:
పాత చట్టాలను రద్దు చేస్తూ కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా గురువారం ఐటిసి పిఎస్పీడీ గేటు ముందు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన దీక్షను ఆమె సందర్శించారు. దీక్షకు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు రైతులకు రైతు కూలీలకు సామాన్యులకు ఇబ్బంది కలిగే విధంగా చట్టాలను రూపొందించడం అదాని అంబానీ లాంటి వారికి లాభదాయకాన్ని కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని దుయ్యబట్టారు. సామాన్యుడికి మేలు చేయని చట్టాలు ఎందుకని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి పి ఎస్ పి డి అన్ని యూనియన్ ల నాయకులు, టిఎన్టియుసి ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో అన్నదానానికి లక్షన్నర విరాళాలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరానికి గురువారం పలు విరాళాలు అందినవి. చలవాది నాగేశ్వరరావు రాజకుమారి దంపతులు లక్ష రూపాయల విరాళం అందించారు. మరియు నాళం పట్టాభి, మంజుల దంపతులు గురువారం 1000 మందికి అన్నదానం ( 50 వేల రూపాయలు ఖర్చు ) జరిపారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు దాతలను శాలువాలతో సన్మానించి బాబా వారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను కేంద్రం విడనాడాలి

### - లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ కార్మిక సంఘాల సమ్మె విజయవంతం






దుమ్ముగూడెం ప్రభాతవార్త :
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల కర్షకుల రైతాంగ వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని పలు కార్మిక సంఘాలు గురువారం సమ్మె నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు సిఐటియు ఏఐటియుసి ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగరం గ్రామం వద్ద అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పలువురు కార్మికులు ధర్నా నిర్వహించారు అనంతరం ర్యాలీగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు కర్షకులు రైతాంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని వారు దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు




## కోన ఊపిరిలో ఉన్న బాలుడికి... ప్రాణం పోసిన ఏరియా ఆసుపత్రి వైద్యులు

### - ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్

భద్రాచలం ప్రభాతవార్త :



చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఒక గిరిజన బాలుడు కోన ఊపిరి తో మృత్యుతో పోరాడి క్షేమంగా ఇంటికి చేరడానికి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు దోహదపడ్డారు. వారం పాటు చికిత్స అందించిన అనంతరం సురక్షితంగా వైద్యులు ఆసుపత్రి నుంచి గురువారం డిస్చార్జ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కిష్టారం గ్రామానికి చెందిన రెండున్నర సంవత్సరాల మల్లం నరేష్ అనే బాలుడు కి తీవ్రమైన ఆయాసం, పొట్ట ఉబ్బడం , వొళ్ళంతా మచ్చలు, జ్వరం, తీవ్ర బలహీనత తో ఈ నెల ఐదవ తారీఖున భద్రాచలం ఆసుపత్రి లో చేరాడు. ఆ బాలుడిని పరీక్షించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వై.రాజశేఖర్ రెడ్డి బాలుడికి తీవ్ర రక్తహీనత ఉందని గమనించి రక్త పరీక్షలు నిర్వహించగా కేవలం ఒక గ్రాము కంటే కూడా తక్కువ శాతం రక్తం ఉందని , రక్త పరీక్షలకు సైతం రక్తం నరాల నుండి తీసే అవకాశం లేదని తెలిపారు. సహజంగా ప్రతి ఒక్కరికి రక్తం పది నుండి పద్నాలుగు గ్రాములు ఉండాలి. కానీ ఈ బాలుడికి కేవలం ఒక గ్రాము కంటే తక్కువ రక్తం మాత్రమే ఉన్న విషయం తెలుసుకొని వైద్యులు విస్తుపోయారు. గోల్డెన్ హౌర్ లో ఎటువంటి ఆలస్యం చేయకుండా బాలుడిని ఇతర ఆసుపత్రులకు తరలించి ఉన్న సమయాన్ని వ్యర్థం చేయకుండా వెంటనే చికిత్స ప్రారంభించారు. సరిపడా అన్ని రకాల నాణ్యమైన చికిత్స అందించి రక్త శాతాన్ని ఒక గ్రాము నుండి 8 గ్రాములకు పెంచి అతడి ప్రాణాలు కాపాడారు. సహజంగా ఇటువంటి క్లిష్టమైన వ్యాధులకు హైదరాబాద్ లోని నిలోఫర్ లాంటి పెద్ద ఆసుపత్రులు, లేదా పెద్ద కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులలో చికిత్స అందిస్తారు. కానీ భద్రాచలం ఆసుపత్రి వైద్యులు ఆ బాలుడి కుటుంబ నిస్సహాయత ని గుర్తించి ఎంతో నిబద్ధత తో అతని ప్రాణాలు నిలపెట్టారు.డి సి హెచ్ ఎస్ రవిబాబు ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బాలుడిని, చికిత్స చేసిన వైద్య బృందాన్ని పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల ప్రజలకు అందులోనూ ముఖ్యంగా గిరిజనులకు భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఒక సంజీవని గా పనిచేస్తుందని,క్లిష్టమైన రోగాలకు సైతం కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి సిబ్బంది ఎంతో నేర్పుతో చికిత్స అందిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని ఆయన సిబ్బంది సేవలను కొనియాడారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ నేతృత్వంలో భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది విశేష సేవలు అందిస్తున్నారని,భద్రాచలం ఆసుపత్రికి ఎటువంటి అవసరాలున్నా కూడా తన వంతు సహకారం అన్ని రకాలుగా ఉంటుందని తెలిపారు. చికిత్స చేసిన బృందం లో డా.రాజశేఖర్ రెడ్డి,డా.ద్రావ విజయ్ మరియు హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డ్ నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.తల్లి లేని ఆ బాలుడికి ఆరేళ్ల అక్క ఒక్క తల్లి లాగా అక్కున చేర్చిన విషయం తెలుసుకొని ఆ అక్క తమ్ముళ్ళని జిల్లా కలెక్టర్ ఆప్యాయతగా పలకరించి భరోసా కల్పించారు.పలు బలవర్ధక పోషక పదార్థాలను ఇచ్చి పంపించారు.

## సురేష్ బాబు తోటమల్లకు అరుదైన గౌరవం

**చర్ల, ప్రభాతవార్త** : మండల పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సురేష్ బాబు కు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 22 వ తేదీన భద్రాచలం లో జరగనున్న భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యం లో జరగనున్న 24 వ అంతర్ రాష్ట్ర నాటిక పోటీలలో వివిధరంగాలలో పలు అవార్డులు సాధించి ఇటీవల బంగారు నంది పొందిన సురేష్ బాబు ను ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు .ప్రతి సంవత్సరం సినీప్రముఖులను కళాకారులను సత్కరిస్తున్న భద్రాద్రి కళాభారతి ఈ ఏడాది ప్రముఖ సినీనటులు గౌతమ్ రాజు తో పాటుగా సురేష్ బాబు తోటమల్ల ఆత్మీయ సత్కారం చేయనున్నారు .సురేష్ బాబు సత్కారానికి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ,మండల విద్యాధికారి పి .వి .రమణ మరియు సహ ఉపాధ్యాయ బృందం హర్షం ప్రకటించారు .

# నేడు తేలనున్న జాతకాలు...

## - సత్తుపల్లిలో 84 మంది, కల్లూరులో 72 మంది...

**సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలా ఎన్నికలు హోరా హోరీగా జరగగా బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూములో మూడంచల భద్రతా వలయంలో ఉంచిన బాక్సులు శుక్రవారం తెరుసు కోనున్నాయి. పై రెండు మున్సిపాలిటీలో 43 వార్డులకు గాను 156 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, స్వాతంత్రు లు, ఇతర పార్టీల నుంచి రంగంలో ఉన్నారు. ఎంతమంది ఉన్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల మధ్య అన్ని వార్డుల్లో పోటీ నువ్వా నేనా అన్నట్టుగా కొనసాగింది. గతంలో ఎన్నడో లేను విధంగా ఈసారి జరిగిన ఎన్నికల్లో ఓటుకి 5,000 రూపాయలు నుంచి 10,000 రూపాయలు వరకు డిమాండు పలికి ఈ ఎన్నిక లు చరిత్రకిఎక్కాయి. మున్సిపాలిటీలో ప్రధానంగా రెండో వార్డు లో ఇరు పార్టీలు పెట్టిన ఖర్చు చరిత్రలో మిగిలిపోనుంది.

### - జాతకాలు తేలనున్న అభ్యర్థులు....

ఒకటో వార్డులో మట్టా ప్రసాదు (కాంగ్రెస్) మారుతి సూరిబాబు ( బిఆర్ఎస్) రెండో వార్డ్ లో నాయుడు రాధిక కాంగ్రెస్, వీరపనేని రాధిక బిఆర్ఎస్, మూడో వార్డులో బొంతు సుమలత కాంగ్రెస్ కూసం పోడి మాధురి బిఆర్ఎస్, నాలుగో వార్డు షేక్ మోలాలి కాంగ్రెస్ ,షేక్ కరిముల్లా బిఆర్ఎస్, ఐదో వార్డు అకీం భాషా కాంగ్రెస్, కోనేటి అనురాధ బిఆర్ఎస్, ఆరో వార్డు తోట సుజలరాణి కాంగ్రెస్, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి ్మ బిఆర్ఎస్, ఎండి నసీమా కాంగ్రెస్, రామిశెట్టి రాజేశ్వరి బిఆర్ఎస్, ఎనిమిదో వార్డు బండారు చరచ్ చంద్ర కాంగ్రెస్, షేక్ చాంద్ పాషా బిఆర్ఎస్, 9వ వార్డు జగన్నాథం శీను కాంగ్రెస్, పూజల రవి బిఆర్ఎస్, పదో వార్డు మట్ట



దేవజ్యోతి కాంగ్రెస్, ఆరెపుల ఆనందరావు బిఆర్ఎస్, 11వ వార్డు ఎస్.కె నాగోల్ మీరా కాంగ్రెస్ ,జాన్ మహమ్మద్ మీర్జా బి ఆర్ ఎస్, 12వ వార్డు సింగపాయం నాగలక్ష్మి ్మ కాంగ్రెస్, జొన్నలగడ్డ లత బిఆర్ఎస్, 13వ వార్డు ఉప్పు నాగమణి కాంగ్రెస్, గుంజ పెద్దమంగ బి ఆర్ ఎస్, 14వ వార్డు పింగళి శామ్యూల్ కాంగ్రెస్ , కూసం పూడి మహేష్ బిఆర్ఎస్, 15వ వార్డు దూదిపాల రాంబాబు కాంగ్రెస్, అక్షి ంతల వెంకటరామయ్య బిఆర్ఎస్, 16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్, అద్దంకి అనిల్ బిఆర్ఎస్, 17వ వార్డు చావ స్వరూపారాణి కాంగ్రెస్, కొత్తూరు తులసి బి ఆర్ ఎస్, 18 వ వార్డు పరస మానస కాంగ్రెస్, వనమా మాధవి బిఆర్ఎస్, 19వ వార్డు కర్నాటి విజయ కుమారి కాంగ్రెస్, పాకాల పాటి లక్ష్మి ్మ బిఆర్ఎస్ మద్దతుతో సిపిఎం, 20వ వార్డు ఎండి కమల్ పాషా కాంగ్రెస్, బెల్లంకొండ రాము బిఆర్ఎస్, 21వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్, మల్లూరు అంకం రాజు బిఆర్ఎస్, 22 వార్డు ఎండి రహనా బేగం కాంగ్రెస్, మాటూరి భవాని బిఆర్ఎస్, 23వ వార్డు ఇరువాడ అపర్ణ కాంగ్రెస్, షేక్ షహెరా బేగం బిఆర్ఎస్, లు నువ్వా నేనా అన్నట్టుగా పోటి నడిచింది. వీరి జాతకాలు నేడు తేలలున్నాయి.

# దేశవ్యాప్త సమ్మె విజయ వంతం...

## - సింగరేణిలో మద్దతు తెలిపిన కార్మిక వర్గం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణి ఉద్యోగులందరూ ఐఎన్టియూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని , తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రానికి బంగారంగా ఉన్నటువంటి సింగరేణి సంస్థను కాపాడుకోవాలని స్వచ్ఛందంగా ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా గురువారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెతో కేంద్రానికి గుణ పాఠం రావాలని సత్తుపల్లి సింగరేణి ఐక్య కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తీగల క్రాంతికుమార్ , కోటేశ్వరరావు, సముద్రాల సుధాకర్ , దండు ఆదినారాయణ , ఆంజనేయులు , చంద్రశేఖర్ , సంపత్ , శరత్ అన్నారు.కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లు గా మార్చి పాగిశ్రామిక ప్రగతిని దెబ్బతీయడానికి ఉద్యోగుల హక్కులను కాలరాయడానికి కేంద్రం నిర్ణయాలు తీసుకుంటం ఉన్నారు. ఈ లేబర్ కోడ్ ల మూలంగా ఉద్యోగ భద్రత



ఉండదని కార్మిక వర్గం కోసం పోరాటం చేసే కార్మిక సంఘాలు లేకుండా పోతాయని బొగ్గు పరిశ్రమలు పూర్తిగా ప్రైవేటు పరం అవుతాయని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి నష్టం కలిగే విధంగా విచ్చలవిడిగా చట్టాలను తీసుకొచ్చి బొగ్గు పరిశ్రమలు లేకుండా చేయడం సరికాదన్నారు. వంద సంవత్సరాల నాటి చట్టాలను లేబర్ కోడ్ గా మారడం అంటే పూర్తిగా ఉద్యోగుల హక్కులను కాలరాయడమే. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అదాని , అంబానీల కోసం పాటుపడుతున్నారని. వారు మండిపడ్డారు. సమావేశంలో ఐఎన్టియూసీ నాయకులు రామారావు , నాగేశ్వరరావు , బాలాజీ , ఏఐటీయూసీ నాయకులు సూర్య ప్రకాష్ , నరసింహారావు , భరణి , కిషోర్ , ప్రసాద్ , రఘువీర్ , పి.పి రాజు , సంపత్ , కార్తీక్ ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కె.వై.సి - సురక్షిత బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు

## - జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.రామిరెడ్డి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

కె.వై.సి. మీ బ్యాంక్ ఖాతాను సురక్షి తంగా ఉంచడంలో మీ మొదటి అడుగు అనే ఇతివృత్తంతో, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫిబ్రవరి 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు, అన్నపురెడ్డి పల్లి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి.రామిరెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ కెవైసి అప్ టు డేట్ గా ఉంచుకోవాలని సూచించారు. కెవైసి కి అవసరం అయిన డాక్యుమెంట్లు, అవి బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించారు. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా అన్నిటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ ఒకేలా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆధార్ కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు ఒక బ్యాంక్ లో కె.వై.సి అప్డేట్ చేయడం ద్వారా మిగిలిన అన్ని బ్యాంకులలో కె. వై.సి. అప్డేట్ చేసే వ్యవస్థ సి కెవైసి అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం లో 14 అంకెల సి.కె.వై.సి. నంబర్ జారీ చేస్తారు. ఈ నంబర్ మిగిలిన అన్ని బ్యాంకులలో ఉన్న మీ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా మీ కె.వై.సి. అప్డేట్ అవుతుంది. తిరిగి అన్ని డాక్యుమెంట్లు సమర్పించే అవసరం లేదు. 7799022129 కి కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ చేయడం ద్వారా తన సి . కె.వై.సి. నంబర్ సులభంగా తెలుసుకోవచ్చు అని తెలిపారు. కెవైసి పేరుతో ఫోన్ ద్వారా, ఆన్లైన్ లింకుల ద్వారా జరుగుతున్న




మోసాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఇతరులు మీ ఖాతాని ఉపయోగించే అవకాశం ఇవ్వవద్దు అని, వారు చేసే మోసపూరిత లావాదేవీలకు మీరే బాధ్యులుగా ఉంటారని తెలియచేసారు. అలా చేస్తే మీరు మనీ మ్యూల్ గా పరిగణించబడి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలియచేశారు. మీ బ్యాంక్ ఖాతా కు సంబంధించిన వివరాలు, ఓటిపి, ఏటియం. పిన్ నంబర్, నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ఎవరికీ తెలియనివ్వద్దు. తెలియని లింకులు నొక్కొద్దు మోసగాళ్ళకు చిక్కొద్దు అంటూ ప్రజలకు అవగాహన కలిగించారు. ఒక వేళ, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి ఫోన్ చేసి కంప్లైట్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలు అతి తక్కువ ప్రీమియం తో అందరికీ అవసరం అయిన మరియు అందుబాటులో ఉన్న పథకాలు అంటూ వాటి వివరాలు తెలియచేశారు. గ్రామ సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ... తమ గ్రామ ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ నరేష్ బాబు, కార్యదర్శి నరేష్, సిఎఫ్ఎల్ దమ్మపేట కౌన్సిలర్ ప్రమీల, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేను రెడ్ టైగర్ని...

## - కేవలం సీఎం కోసమే మౌనంగా ఉన్నా...

- కంఠంలో గరళం మింగిన శివుడిలా అన్ని దాచుకున్న
- ఇబ్బందుల గురి చేస్తే ఊరుకునేది లేదు
- ఇకనుండి పద్ధతి మార్చుకోకపోతే కథ వేరు గుంటది...
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**




రెండేళ్ల నుండి నన్ను ప్రశాంతంగా పాలన చేయనీయడం లేదని ఎన్ని ఇబ్బందుల గురిచేసినా కేవలం ముఖ్యమంత్రి చూసి మాత్రమే తాను మౌనంగా ఉన్నానని, తనను ఇబ్బందులు గురి చేస్తే పులిలా పంజా విసరడం ఖాయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ఎన్నికలవేళ బుధవారం పాల్వంచలో మైనార్టీ మహిళ దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించిందనె నెపంతో పోలీసులు ఆమెను నాలుగు గంటలు స్టేషన్లో నిర్బంధించడంపై స్వయంగా ఎమ్మెల్యే పాల్వంచ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ఎదుట ప్రభుత్వం, అధికారి పార్టీ మంత్రి, స్థానిక నాయకులపై నిప్పులు చెరిగారు. ఇన్ని రోజులు మౌనంగా ఉన్నానని, నన్ను ఇంతలా ఇబ్బందులు గురి చేస్తారా..? కంఠంలో గరళం మింగిన శివుడిలా అన్ని దాచుకుని ఉన్నానని అన్నారు. మీకు ఇంగిత జ్ఞానం, బుద్ధి లేదా మీకు... అది కూడా అర్థం కావడం లేదా అని హితవు పలికారు. మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా మాపై ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఇందుకు కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేసి బదిలీ చేయాలని... ఎవరైనా సరే తమ పార్టీ కార్యకర్తలు, ప్రజలపై దాడులకు పాల్పడిన, ఇబ్బందులు గురిచేసిన ఇక సహించే ప్రసక్తే లేదని తామంతా ఏకమై తమకు ఉన్న ఏకైక ఆయుధం ఆందోళన నిరసనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఇక యుద్ధం మొదలవుతోందని అధికారులు ఇకనుండి ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఎన్ని రోజులు ఓపిక పట్టానని ఇక ఊరుకోనున్నారు. ఈ ఉద్యమం ఆగేది కాదని, తాను ఎమ్మెల్యే పోస్ట్ కోసమో, లేక ఇతర ప్రలోభాలకు గురై తలవంచే వాడిని కాదని, ఒక కమ్యూనిస్టుగా తాను ఇంతేనని ఇంకెన్నాళ్లు అవమానం భరించాలని అన్నారు. రెండేళ్ల నుంచి తనను ఇబ్బందులు గురి చేస్తున్నారని, పాలన కూడా సరిగా చేయటం లేదని అన్నారు. ఇంత అరాచకం ఎప్పుడూ లేదని నా పనులు కూడా నన్ను చేసుకోనివ్వరా అని ప్రశ్నించారు.పిల్లి ని కూడా గదిలో పెట్టి బంధిస్తే పులిలా మారుతుందని తాను పిల్లిని కానుని పులిని అని అన్నారు. ఇదే వ్యక్తిత్వంతో ఉంటానని చిన్నప్పటి నుంచి తనను అందరు రెక్ టైగర్ అంటారని చెప్పుకొచ్చారు. అలాంటిది నేను కేవలం ముఖ్యమంత్రి కోసమే మౌనంగా ఉన్నానని... అంతేకానీ ఇలా ఇబ్బందులు గురిచేస్తే ఊరుకోనని హెచ్చరించారు.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రజా ప్రతినిధులకు నాయకులకు ఆహ్వానం

## - ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, పాలక మండలి సభ్యులు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అన్నపురెడ్డిపల్లిలోని శైవ పవిత్రక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (శివాలయం) దేవస్థానంలో ఫిబ్రవరి 14 నుండి 16 వరకు జరిగే స్వామి ఉత్సవకార్యక్రమాల్లో అబ్బుగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కురం రాము.ఉపసర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు.పలువురు ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొనాలని. పాలక మండలిసభ్యులుతో కలిసి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు ఆహ్వాన పత్రికలను గురువారం అందజేశారు. ఆహ్వాన కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహణాధికారి పాకాల వెంకటరమణ, పాలకమండలి సభ్యులు బోయినపల్లి వెంకటేశ్వరరావు, గుజ్జ పూర్ణచంద్రరావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, చెరుకూరి ప్రసాద్,జంపుల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసిన సింగరేణి కార్మికులు

**- హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా...**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**
నాలుగు లేబర్ కోడ్ ల చట్టం రద్దు కోరుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలియజేస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెను సింగరేణి లో సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు విజయవంతం చేశారు. కొత్తగూడెం ఏరియా లోని వీకే వర్క్ షాప్ , పీ వీ కే 5, వీ కే సీ ఎం, ఆర్ సీ హెచ్ పి,సివిల్, జి ఎం ఆఫీస్ లలో  మరియు కార్పొరేట్ లో అత్యవసర సేవలు అందించే కార్మికులు మినహా అత్యధిక సంఖ్యలో కార్మికులు విధులకు గైర్హాజరు అయ్యారు. ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి, టీ బి జి కే ఎస్, సి ఐ టీ యు, ఇఫ్టు తో కూడిన కార్మిక సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బారి ఎత్తున నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దు చేస్తూ తీసుకువచ్చిన 4లేబర్ కోడ్ లు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికవర్గాల హక్కులను కాలరాసే విధంగా ఉందని తక్షణమే 4లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచరని, కార్మిక సంఘాలు పెట్టుకోనివ్వరని, ఆక్యూపేషనల్ వ్యాధులకు ఉచిత వైద్యం ఉండదని, 8గంటల పని విధానాన్ని మారుస్తూ 12గంటలు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. చికాగో అమరవీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న 8గంటల పని విధానాన్ని మారుస్తూ కార్మికులను సమ్మె హక్కుకు సైతం దూరం చేస్తూ చట్టంలో అనేక మార్పులు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వారు మండి పడ్డారు. 12గంటల పనివిధానంలో మహిళా కార్మికురాళ్లు అనారోగ్యంతో బాధపడే కార్మికులు, సీనియర్ కార్మికులు ఎలా పని చేస్తారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బొగ్గుగనులను వేలం వేస్తూ బొగ్గుబావులను ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ రంగ సంస్థ సంస్థలను అమ్మడం తదితర చర్యలతో కార్మికవర్గానికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించడానికి వారి హక్కులను కాలరాసే విధంగా ప్రవేశపెడుతున్న ఈ నాలుగు లేబర్ కోడ్ లను  తక్షణమే రద్దు చేసి 29కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి  వంగ వెంకట్,బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, నాగయ్య, క్రిస్టఫర్, నరేష్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, ఏం ఆర్ కె ప్రసాద్,  భూక్యా రమేష్ , ఐ యన్ టి యుసి వైస్ ప్రెసిడెంట్ నాయకులు పితంబరం, సిఐ టీయూ నాయకులు నగేష్,ఐ యఫ్ టీయూ నాయకులు సాధినేని వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. తదుపరి జేఏసీ నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు.




# మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాలు, రిగ్గింగ్ జరిగాయి...

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపణ...**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో తీవ్రమైన ఎన్నికల అక్రమాలు, రిగ్గింగ్, విధివిధానాల ఉల్లంఘనలు జరిగాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సదరు ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల్లో జోక్యం చేసుకుని ఓటర్లను బెదిరించడం, నకిలీ ఓట్లు వేయించడం, బ్యాలట్ పేపర్ల ముద్రణ మరియు సరఫరాపై అనుమానాలు కలిగించే చర్యలు చేపట్టారని. ఈ అక్రమాల కారణంగా ప్రజాస్వామ్య విలువలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారికి అధికారికంగా ఫిర్యాదు అందజేయబడింది. సదరు ఎన్నికను రద్దు చేసి మళ్లీ న్యాయసమ్మతంగా ఎన్నికలు నిర్వహించాలి అని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

# కెటీపీఎస్‌లో ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన




**పాల్వంచ,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:**
నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు కెటీపీఎస్ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్లు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ చర్యలు మరియు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కెటీపీఎస్ ఐదో  ఆరవ దశలలో భోజన విరామ సమయంలో ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను విరమించుకోవాలని, కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పవర్ జేఏసీ నాయకులు డి. ఉమారవేశ్వరరావు, భాగ్యరాజ్, సిమెర్, అబాల్, సీతారామిరెడ్డి, గోపి, సాంబమూర్తి, పుల్లారావు, భాస్కర్, రవీందర్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, పావని, రజిత, వెంకట్, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఓటర్లు మన పక్షానే నిలిచారు

**- ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

**- కార్పొరేషన్ అభ్యర్థులు, ఏజెంట్లకు దిశా నిర్దేశం చేసిన ఎంఎల్ఏ**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు మన పక్షానే నిలిచారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక శేషగిరి భవన్ సిపిఐ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ సందర్భంగా పోటీచేసిన అభ్యర్థులతో పాటు కౌటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కౌటింగ్లో పూర్తి స్థాయి ఫలితాలు వెలువడేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిక్లరేషన్ ఫాములు అందుకున్న తర్వాతే కౌంటంగ్ కేంద్రం నుండి బయటకు రావాలని, ఎటువంటి అనుమానాలు ఉన్నా వెంటనే రీకౌటంగ్ కోరాలని సూచించారు. కార్పొరేషన్ వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులే గెలవబోతున్నారని అన్నారు. కౌటింగ్కు సంబంధించి అనుబోస్ కాలేజీలో అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని, కౌటింగ్ విషయం లో అనుసరించాలన్ని విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూనంనేని వివరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ... అభ్యర్థితో పాటు ఏజెంట్సమయానికి కౌటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, బ్యాలెంట్ బాక్సుల ప్రధాన సీల్ సరిగా ఉందా లేదా అనే విషయాన్ని సరిచూసుకోవాలని చెప్పారు. అభ్యర్థితో పాటు కౌటింగ్ ఏజెంట్లు చాలా అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇదే అని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఫయూమ్ దాదా, ధస్రు, విశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, నాగుల్మీరా, కేశవులు, మనిగడప వెంకటేశ్వర్లు, పద్మ, పద్మజ, భూక్యా శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా  భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి ఏఐకేఎంకేఎస్




**పాల్వంచ,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**
అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి డి.పున్నం చంద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గురువారం పాల్వంచలో జరిగిన తెలంగాణ రైతు కూలీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సూరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ ఒప్పందం అమలైతే అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి సుంకాలు లేకుండా దేశంలోకి పెద్దఎత్తున వస్తాయని, దీంతో దేశీయ రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆయన అన్నారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అధిక సబ్సిడీలు ఉండగా, భారతదేశంలో తక్కువ సబ్సిడీలు ఉండటంతో దేశీయ రైతులు పోటీ చేయలేరని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు పండించిన పంటలకు మార్కెట్ దొరకక వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడే ప్రమాదం ఉందన్నారు. రైతు ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందని, ఎరువుల సబ్సిడీలు తగ్గించడం వల్ల రైతులపై భారాలు పెరుగుతున్నాయని విమర్శించారు. విత్తన చట్ట మార్పులు, విద్యుత్ చట్ట సవరణలు రైతులకు నష్టం కలిగిస్తాయని, రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శర్ప నారాయణ, ఊకం పాపారావు, బట్ట సూరమ్మ, గజ్జి కోటమ్మ, మడివి దేవయ్య, తోలెం మమత, రాజేశ్వరి, వినోద్, నరేష్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వ్ బ్యాలెట్ బాక్స్‌పై అపోహలు

**- కమీషనర్ స్పష్టీకరణ**

**పాల్వంచ,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన కొత్తగూడెం నగరపాలక ఎన్నికల్లో ఓ డివిజన్‌కు చెందిన రిజర్వ్ బ్యాలెట్ బాక్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించబడినట్లు ప్రచారం కావడంతో ఏర్పడిన అపోహలపై మున్సిపల్ కమీషనర్ స్పష్టత ఇచ్చారు. ఫిబ్రవరి 11న జరిగిన పోలింగ్ అనంతరం డివిజన్ నెం. 47, పోలింగ్ స్టేషన్ నెం. 156కు సంబంధించిన రిజర్వ్ బ్యాలెట్ బాక్స్‌ను ఎస్కార్ట్ వాహనంలో అనుబోస్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలించినట్లు తెలిపారు. అయితే వాహనం పాల్వంచ పోలీస్ స్టేషన్ వైపు వెళ్లిన విషయాన్ని గమనించిన ప్రిసైడింగ్ ఆఫీసర్, జోనల్ ఆఫీసర్ తదితర సిబ్బంది అప్రమత్తంగా స్పందించి వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనంతరం సంబంధిత రిజర్వ్ బ్యాలెట్ బాక్స్‌ను సురక్షితంగా తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి బ్యాలెట్ బాక్స్ దుర్వినియోగం జరగలేదని, మొత్తం ఎన్నికల ప్రక్రియ నిబంధనల ప్రకారమే నిర్వహించబడిందని కమీషనర్ స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులు, అనుబంధ పత్రాలు అనుబోస్




కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారుల సత్వర చర్యల వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనకు తావు లేకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి...

- ఉపాధి పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తే సహించబోము...
- లేబర్ జి రాంజీ విత్తన విద్యుత్ చట్టాల రద్దు చేయాలి...
- దేశ సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 12 :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దేశ సార్వత్రిక సమ్మెలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలను ఏర్పాటు చేసి కార్మికులను రోడ్డున పడేయాలని చూస్తుందని మండిపడ్డారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొన్ని సంవత్సరాలుగా మహాత్మా గాంధీ పేరు మీద నడుస్తుంటే రాంజీ అనే కొత్త వ్యక్తిని తీసుకువచ్చి అతని పేరుపై ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేయాలని కుట్రలు చేయడం సరికాదన్నారు. మహాత్మా గాంధీ అంటే భారతదేశానికి మహోన్నత వ్యక్తిని అలాంటి మహాత్ముడి పేరు మీద ఉన్న ఈ పథకానికి ఎవడో ముక్కు మొహం తెలియని రాంజీ అనే వ్యక్తిని తీసుకువచ్చి అతని పేరుపై చట్టం చేసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీయనం చేయడానికి పన్నాగాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తప్పుడు మార్గాలు ఎంచుకుంటే ప్రజలు కూడా తప్పుడు దోవలోనే నడిచి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని రాంజీ చట్టం విత్తన చట్టం విద్యుత్ చట్టం చట్టాన్ని వెంటనే ఉపసమహరించుకోవాలని కేంద్రం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేదంటే కార్మికులంతా ఒక్కటే తగిన మూల్యాని చెల్లిస్తారని హెచ్చరించారు. ఉపాధి



కూలీలకు పని దినాలు పెంచాలని మధ్యాహ్న భోజనం కార్మికులకు వేతనాలు పెంచాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి నెలనెలా తగిన వేతనం అందించాలని కోరారు. రైతులకు ఆన్లైన్ ద్వారా యూరియా అందించడం అనేక ఇబ్బందికరంగా ఉందని ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని సొసైటీల ద్వారా రైతులకు తగిన యూరియా కట్టలు అందించాలని కోరారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట అరగంటసేపు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. తాసిల్దార్ స్పందించి కార్మికుల యొక్క సమస్యలను తక్షణమే కలెక్టర్ దృష్టికి తెలియపరుస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రజా సంఘాల మండల కన్వీనర్ గడ్డం రమణ తోటకూరి వెంకట నరసయ్య మద్దిని బసవయ్య యజ్ఞ నారాయణ దేశ బోయిన ఉపేందర్ నన్నక కృష్ణమూర్తి జల్లేపల్లి పుల్లయ్య బల్లి వీరయ్య పగడాల బాబురావు రౌతు అప్పారావు నాగులు ఆశా కార్యకర్తలు ప్రజా సంఘాల బాధ్యులు మధ్యాహ్న భోజన కార్మికులు రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.




# సార్వత్రిక సమ్మె విజయవంతం




**బోనకల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద లో గురువారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయింది. ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు బిల్డింగు కార్మికులు వ్యవసాయ రంగ కార్మికులు తమ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బోనకల్లు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో పాలకవర్గాల వైఖరిని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తు కార్మికుల సమస్యలను గాలి కోలిన పాలకవర్గాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ .కార్మిక సంఘాల నాయకులు ఐద్వా మధిర డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ సునీత. బోయినపల్లి వీరబాబు. గుగులోతు నరేష్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంటల్లో వీడనున్న ఉత్కంఠ

- తేలనున్న అభ్యర్థుల పార్టీల భవితవ్యం
- కౌంటింగ్ ప్రక్రియకు అధికారుల ఏర్పాట్లు పూర్తి

**మధిర ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మధిర మున్సిపాలిటీ కి మూడో విడత జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియల అనంతరం తుది అంకం కౌంటింగ్ ప్రక్రియ కొన్ని గంటలలో ప్రారంభం కానుంది. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు కూటముల తో కలిసి ఎన్నికల బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. అధికార కాంగ్రెస్ పార్టీ (19)తెలుగుదేశం పార్టీ(3)తో కలిసి 22 వార్డుల్లో పోటీ చేసింది. అలాగే బిఆర్ఎస్ పార్టీ (17) సిపిఎం (3) సిపిఐ (1) టిడిపి రెబల్ (1) స్థానాల్లో పోటీ చేసింది. తొలి నుండి ఆధిపత్యాన్ని కనపరిచిన కాంగ్రెస్ పార్టీ కూటమి కి ప్రతిపక్ష పార్టీ తనదైన రీతిలో గట్టి పోటీనే ఇచ్చిందని చెప్పవచ్చు. వివిధ రకాలైన ఎగ్జిట్ సర్వే అంచనాల ఉత్కంఠతకు శుక్రవారం జరగనున్న కౌంటింగ్ ప్రక్రియతో తెర పడునుంది. ఈ విడత మున్సిపల్ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళల కు రిజర్వు కావడంతో ప్రధానంగా రెడ్డి కమ్మ ఆర్యవైశ్య సామాజిక వర్గాల కు చెందిన వారు ఈ స్థానం కోసం ఆశపడుతున్న పరిస్థితుల్లో అంచనాలను తారుమారు చేస్తూ అధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇదే క్రమంలో ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ కూటమి కూడా అభ్యర్థులను పోటీలో నిలిపింది. అధికారికంగా అటు అధికారం పార్టీ కాంగ్రెస్ కానీ ఇటు టిఆర్ఎస్ కూటమికాని చైర్పర్సన్ అభ్యర్థి గా ఎవరిని ప్రకటించకపోవడం జరిగినప్పటికీ ప్రధానంగా మడుపల్లి ఆరో వార్డు నుండి బరిలో నిలిచిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనుచరుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి లక్ష్మీ ్మ తులసి ని ప్రకటిస్తారన్న ఆలోచనలకు అవకాశం కలిగించేలా ఎన్నికల నామినేషన్ల ప్రచారపర్వం కొనసాగింది. అలాగే కమ్మ సామాజిక వర్గం నుండి ఇల్లందులపాడు నాలుగో వార్డ్ నుండి బరిలో దిగిన సామినేని సుజాత, 21




వ వా ర్డు నుండి పోటీ చేసిన ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రంగా రూప కూడా ఈ స్థానాన్ని దక్కించుకునేందుకు యోచిస్తున్నారు. అంతిమంగా నిర్ణయం డిప్యూటీ సీఎం పైనే ఆధారపడి ఉండడంతో రేపటి ఫలితాలు వారి ఆశల ఆకాంక్షలకు విజయం సాధిస్తే తప్ప ప్రతిపాదన అంకంలో నిలిచే అవకాశం ఉండను ఉండడం గమనించాల్సిన విషయం. వైస్ చైర్మన్ పదవి మిత్రపక్షం తెలుగుదేశం కు దక్కనుంది. టిఆర్ఎస్ పార్టీ కూటమి అభ్యర్థులు పలు వార్డుల్లో గట్టి పోటీలు ఇచ్చినప్పటికీ పార్టీ పరంగా అధిష్టానం నుండి పూర్తిస్థాయి సహాయ సహకారాలు లేకపోవడంతో చైర్పర్సన్ స్థానం కైవసం చేసుకునే అవకాశాలు మృగ్యంగా మారాయి.

### - కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

మధిర మండల పరిధిలోని కాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానున్న కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 22 వార్డుల బ్యాలెట్ బాక్స్ లను రెండు రౌండ్లుగా విభజించి లెక్కించనున్నారు. ఒకటి నుండి 11 వార్డులు తొలి రౌండులో మిగిలిన వార్డులు రెండో రౌండ్లో లెక్కిస్తారు. తొలి ఫలితం 10 గంటలకు రానుండగా తుది ఫలితాలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెలువలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, రాస్తారోకో



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఎం పార్టీలు కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొనగా అనంతరం సిపిఐ పార్టీ కార్యక్రమం నిర్వహించింది. భారీ ర్యాలీ అనంతరం రాస్తారోకో నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల కార్యక్రమాల్లో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు జాటోతు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఉమర్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అమలులోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు చట్టాన్ని, నూతన విత్తన సవరణ చట్టాన్ని, ఎల్ఐసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం వంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో అన్ని వర్గాలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ పార్టీ మండల నాగుల్ మీరా, కంచర్ల రాఘవేంద్రరావు, చాంద్ పాషా, నిమ్మటూరి లచ్చయ్య పత్తిపాటి మహేష్, బరగడ రమేష్, పసుపులేటి పవన్, అన్వర్, వంశీ, వెంకట్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాప్రంథా మండల కార్యదర్శి బానోతు ధర్మ, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి రమేష్, సిఐటియు, ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు ఝాన్సీ, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులపురం గోపాలరావు, రాయల సిద్దు, నాగులు, కనకరత్నం, బోడ అభిమిత్ర, లింగాల వీరభద్రం, మధు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చందర్రావు, మైదాన గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు మధు, గార్లపాటి వెంకటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త దేశవ్యాప్త కార్మికుల సమ్మె విజయవంతం

**మధిర ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**




కేంద్ర ప్రభుత్వం అమలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మె గురువారం విజయవంతమైనది. మధిర పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు అంగన్వాడీలు హమాలి కూలీలు ఇతర అసంఘటిత సంఘటిత రంగాలకు చెందిన వారు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు మందా సైదులు సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో కోట్లాదిమంది ఆ సంఘటిత సంఘటితరంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నల్ల చట్టాలను తీసుకువస్తుందన్నారు. దీని వలన కార్మికులకు హక్కుల భద్రతతో పాటు రక్షణ లేని పరిస్థితులు నెలకొననున్నాయని అన్నారు. దేశంలో కార్పొరేట్ వ్యవస్థ లను మరింత బలోపేతం చేసే దిశగా నల్ల చట్టాలను అమలు చేయనున్నదని దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు ఐక్య వేదిక ద్వారా ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించడం జరిగిందని అన్నారు.

# మోడి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

- మోడి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం
- కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలి
- సమ్మెలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజేపి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతోందనిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా కార్మిక, కర్షక, ఉద్యోగ, మహిళా, మోటార్ ట్రాన్స్పోర్టు, ఆటో, క్యాబ్, భారీ వాహనాలు, పలు వర్గాలు సమ్మెల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని మెయిన్ రోడ్లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా రూపొందించి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టను కొడుతుందన్నారు. ఈ సమ్మెలో భాగంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వారితో పాటుగా ఆశాలు, అంగన్ వాడీలు, పంచాయితీ కార్మికులు, ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాదరని, ఇదికేంద్ర ప్రభుత్వ వైఖరికి దేశం తెలుపుతున్న నిరసనన్నారు. దేవుడు మోడికి మాత్రమే దేవుడు కాదని, శ్రీరాముడు ప్రజలందరికీ దేవుడని, ఇదే విషయాన్ని పదేపదే బూచిగా చూపించడం హాస్యాస్పదం అన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే వారికి కనీస వేతనాలు పెంచాలని, సింగరేణిలో బొగ్గుబావుల వేలంతో పాటు పలు సంస్థల ప్రైవేటీ కరణను నిలిపేయాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి అందరికీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, విత్తన, విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అడ్డదారిలో తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెతో బిజెపి ప్రభుత్వ తప్పుడు విధానాలపై ప్రజలు, కార్మికులు, కర్షకులకు పూర్తి అవగాహన వచ్చిందని చెప్పారు. ప్రజా, కార్మిక, కర్షక విధానాలు అవలంభించే పాలకులు ఎక్కువ కాలం నిలువలేరని, ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఒకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సహాయ కార్యదర్శులు గెడార్డ నగేష్, వాసిరెడ్డి మురళి, గ్రామ పంచాయితీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, అంగన్ వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, విద్యానగర్ సర్పంచ్ శాంతిప్రియతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సవరణ బిల్లు2025కు నిరసనగా కేటీపీఎస్ వద్ద ధర్నా



**పాల్వంచ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణకు దారితీసే విద్యుత్ సవరణ బిల్లు 2025కు వ్యతిరేకంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ ఈఈ జేఏసీ) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్ సి కో ఈఈఈ) పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్నం కేటీపీస్ 5,6,7వ దశల సీఈ కార్యాలయం ఎదుట ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నంలో భాగంగా కేంద్రం ప్రవేశపెట్టబోతున్న సవరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ప్రైవేటీకరిస్తే సామాన్యులపై భారం పడడమే కాకుండా ఉద్యోగుల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకమవుతుందని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలుపుతూ కేటీపీఎస్ సీఈ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు, రామకృష్ణ జాదవ్, దంచేనాల రాంబాబు, సమీర్ జార్జ్, ప్రకాష్, హరీష్, రామ్ సింగ్, ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి...

– ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షి కంగా, ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సి న జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు మరియు అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొత్తగూడెంలో మెడికల్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె

**పాల్వంచ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**




ఆల్ ఇండియా స్ట్రైక్‌లో భాగంగా కొత్తగూడెంలో తెలంగాణ మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీఎంఎస్ఆర్ యూ)సభ్యులు సమ్మె కార్యక్రమం నిర్వహించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, ఎస్పీఈ యాక్ట్1976ను పునరుద్ధరించాలని, పర్మినెంట్ ఉద్యోగ భద్రత చట్టాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఎస్ఆర్ యూ కొత్తగూడెం సెక్రటరీ దాసరి రమేష్, అధ్యక్షుడు మధు బాబు పాల్గొన్నారు. అలాగే కామ్రేడ్స్ ఈశ్వర్, మురళి, ప్రేమ్ కుమార్, లింగేశ్వర్, కిరణ్, నరసింహ, రామకృష్ణ, సాగర్, మనోజ్, అరుణ్, కిషన్, అజయ్, సుమన్, హఫీజ్ తదితరులు పాల్గొని కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఐఎన్టియుసి

**రుద్రంపూర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



గురువారం రోజు దేశవ్యాప్తంగా జరిగే ఒక్కరోజు సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందు నఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన ఐఎన్టియుసి నాయకులు, సమ్మెలో పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా గురువారం జరిగిన ఒక్కరోజు సమ్మె లో పాల్గొని విజయవంతం చేసిన కార్మికులకు మహిళా ఉద్యోగినులకు డిఎల్ఆర్ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపి కుమారస్వామి, ఎం.డి సత్తార్ పాషా, డి శంకర్ బాబు, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ కమిటీ, సకినాల సమ్మయ్య, మెంగని అశోక్, పోశం శ్రీనివాస్, ట్రెజరర్. భీముడు, నాయకులు సంపత్, శంకర్, ప్రభాకర్, కే నాగేశ్వరరావు, ఈశ్వర్, బోనాల శివ, క్రాంతి కుమార్ కట్ట నరసింహారావు, సింగరేణి వ్యాప్తంగా ఒక రోజు సమ్మెను విజయవంతం చేయడానికి కృషి చేసిన కార్యకర్తలకు, ఉద్యోగులకు, మహిళ ఉద్యోగినులకు డిఎల్ఆర్ కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. ఈ సమ్మె విజయవంతం అయిందంటే ముఖ్యంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్ల లో చేయు ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు, వారికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# యశోద ఆసుపత్రిలో టిఏవిఐ ప్రక్రియ విజయవంతం

## - విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ డాక్టర్స్



**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి12(ప్రభాతవార్త):**
హైదరాబాద్ నగరం సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ డాక్టర్స్ టి ఏ వి ఐ ( ట్రాన్స్ క్యాథటర్ అయోటిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్) పక్రియను విజయవంతంగా నిర్వహించారు. గురువారం స్థానిక యశోద కన్సల్టింగ్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ డాక్టర్ మాదిరెడ్డి జగదీష్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాకు చెందిన 78 సంవత్సరాల వాసుదేవమూర్తి ఆకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది పడుతున్న సమయంలో యశోద హాస్పిటల్ కి వచ్చారని వెంటనే వారిని వెంటిలేటర్ సపోర్ట్ అందించి ఏకో కార్డియాగ్రఫ్, సిటీ అయోర్టో గ్రఫ్ పరీక్షలు నిర్వహించగా గుండె వాల్వ్ కుంచించుకుపోవడం గమనించి వెంటనే ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా పేషంటు వయసు పరిగణలోకి తీసుకొని ట్రాన్స్ కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ పక్రియ( టి ఏ వి ఐ) ద్వారా ఆపరేషన్ విజయవంతంగా చేశామని అన్నారు. జనవరిలో కుడి ఫెమోరల్ ఆర్టరీ ద్వారా 26ఎం ఎం మెడ్ట్రానిక్ ఏవోలట్ ప్రో వాల్వ్ ను ఉపయోగించి ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసామన్నారు.ప్రస్తుతం పేషంటు వెంటిలేటర్ సహాయం లేకుండా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థిరమైన ఆరోగ్యవంతుడిగా డిస్చార్జ్ అయ్యారని తెలిపారు. తీవ్రమైన అయోర్టిక్ స్టెనోసిస్ ఉన్న వృద్ధులకు, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయలేని హై రిస్క్ బాధితులకు ఈ ప్రక్రియ ఒక వరం అని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో స్వతంత్రంగా టి ఏ వి ఐ పక్కేను నిర్వహించడానికి సర్టిఫికేషన్ పొందిన అతికొద్ది మంది కార్డియాలజిస్టులలో యశోద హాస్పిటల్ డాక్టర్ గా మాకు సంతృప్తినిచ్చిందని అన్నారు. ఖమ్మం వంటి జిల్లాలోని రోగులకు కూడా అంతర్జాతీయ స్థాయి చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నామని అన్నారు. యశోద హాస్పిటల్స్ అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ లో ఉంటూ నిపుణులైన వైద్యులు, అత్యాధునిక సాంకేతులతో ప్రపంచ స్థాయి గుండె సంరక్షణ వైద్యాన్ని అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఎమర్జెన్సీ విభాగం , సత్యా రెడ్డి జనరల్ మార్కెటింగ్ మేనేజర్ తదితరు పాల్గొన్నారు.




# భవిష్యత్ సాంకేతికతలపై ఏఐ శిక్షణ శిబిరం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**



ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ , సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ , మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంతో, ఐబిఎం స్కిల్ బిల్డ్ స్పాన్సర్ గా బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థినులకు ఏఐ ఫండమెంటల్స్ పై ఒకరోజు వర్క్షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్న అత్యంత ముఖ్యమైన రంగమని, విద్యార్థులు ఈ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై మౌలిక అవగాహన పొందడం ద్వారా భవిష్యత్లో ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే స్థితికి చేరుకుంటారని అన్నారు . ఐబిఎం స్కిల్ బిల్డ్ వంటి అంతర్జాతీయ సంస్థల సహకారంతో నిర్వహించబడుతున్న ఈ ఏఐ ఫండమెంటల్స్ వర్క్షాప్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ..నేటి సాంకేతిక యుగంలో కృత్రిమ మేధస్సు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తోందని, విద్యార్థులు ఏఐ ఫండమెంటల్స్ పై మౌలిక అవగాహనతో పాటు ఆవిష్కరణ దృక్పథాన్ని అలవర్చుకోవడం అత్యంత అవసరమని, విద్యార్థులు పాఠ్యప్రణాళికలో నేర్చుకునే సిద్ధాంత జ్ఞానాన్ని పరిశ్రమ అవసరాలకు అనుసంధానించగలిగినప్పుడే వారు పోటీ ప్రపంచంలో ముందంజలో నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మార్చి 1న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక

## - ఖమ్మంలో భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు



**ఖమ్మం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**
మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు మార్చి 1న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు అటల్ బిహారి వాజ్ పేయి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఖమ్మం వస్తున్నారని, వారితోపాటు ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, అఖిలభారత సామాజిక సమరసత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్, రాష్ట్ర మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మం ఎస్సార్ గార్డెన్ లో జరిగే అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలలో ఖిఅటల్ జికి అక్షర నీరాజనం కవితా సంకలనంఖి పుస్తక ఆవిష్కరణ ఉంటుందన్నారు. భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన మహా నాయకుడు వాజ్ పేయి అని, వారు చూపిన మార్గాన్ని భావితరాలకు చేరేవిధంగా శతజయంతి వేడుకలను ఖమ్మంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్, కార్యదర్శులు యలమందల మధు, బోళ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐటిలో ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**



ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని ప్రజాగాయకుడు, కవి, పాటల రచయిత కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత డాక్టర్ జయరాజ్ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రకృతి వైజ్ఞానిక అవగాహనా సదస్సు లో జయరాజ్ అతిథి గా హాజరై మాట్లాడారు .ప్లాస్టిక్ వస్తువుల వాడకం ప్రకృతిని హరిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎన్నో జీవరాసులు కాలగర్భంలో కలిసిపోవడానికి ప్లాస్టిక్,హానికారక రసాయనాలతో తయారు చేసిన వస్తువులే కారణమని తెలుపుతూ ప్లాస్టిక్ నివారణకు సదస్సులోని విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు. ప్రకృతి పట్ల పౌరులు సామాజిక స్పృహను కలిగి తమవంతు బాధ్యతగా నిబద్ధతను కలిగి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ పరికరాల ద్వారా రేడియేషన్, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటివి ప్రకృతిని, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయని, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ ప్రజలు వారి జీవన శైలిని మార్చుకోనిదే ప్రకృతిని కాపాడలేమని అభిప్రాయపడ్డారు. విజ్ఞాదర్శిని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఒకవైపు గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా బ్యాటరీ వాహనాలను వినియోగిస్తున్నప్పటికీ కృత్రిమ మేధ వల్ల ప్రకృతిలోని వనరులను నష్టపరుస్తున్నామని తెలిపారు.మానవ తప్పిదాలు, వారి వ్యక్తిగత అలవాట్లు కూడా ప్రకృతిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ ప్రజాగాయకుడు పాగి వెంకన్న, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డి. నాగరాజు, ప్రకృతి ప్రేమికులు, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..

## - మద్యం దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**
జిల్లా లో మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

# ఉర్దూఘర్ షాదీఖానా హలీం హరీస్ దుకాణానికి వేలం

**ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి12(ప్రభాత వార్త):**
ఉర్దూఘర్ షాదీఖానా హలీం హరీస్ దుకాణానికి వేలం పాట నిర్వహిస్తున్నామని అర్బన్ తహసీల్దార్ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ మాసం సందర్భముగా నగరములోని ఉర్దూఘర్ షాదీఖానాలో ప్రతి సంవత్సరమునిర్వహించు వేలం పాట నిబంధనలను అనుసరించి ఈ సంవత్సరము హలీం హరీస్ దుకాణంనిర్వహణకు రేపు శుక్రవారం ఉదయం 10.30 ని.లకు ఖమ్మం అర్బన్ తహశీల్దారుకార్యాలయములో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఆసక్తి కలిగినవారుతహశీల్దార్ ఖమ్మం అర్బన్ కార్యాలయములో రేపు ఉదయం10.30 గం. లకు జరిగే వేలంలో పాల్గొనవచ్చునని తహశీల్దార్ తెలిపారు.వేలంపాట లో పాల్గొన దలిచిన వారు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం నందురుసుము రూ 5000/ (ఐదు వేలరూపాయలు) ధారావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని అన్నారు.

## మణుగూరులో సార్వత్రిక సమ్మె సక్సెస్

- ఇప్పటికైనా కేంద్రం నాలుగు లేబర్ కోడ్ ల అమలు మానుకోవాలి
- సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు
- మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**




కేంద్రం ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ జాతీయస్థాయిలో కార్మిక సంఘాల పిలుపులో భాగంగా గురువారం మణుగూరులో సార్వత్రిక సమ్మె సక్సెస్ అయ్యింది. మణుగూరు ఏరియాలో అన్ని విభాగాల కార్మికులు స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో భాగస్వాములు కావటంతో విజయవంతమైంది. అనంతరం మణుగూరు పట్టణంలో అ




ఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ ధర్నా నిర్వహించి తర్వాత తహశీల్దార్ అద్దంకి నరేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. ఇప్పటికైనా కేంద్రం నాలుగు లేబర్ కోడ్ ల అమలు ప్రయత్నాలు విరిగించుకో వాలని లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీలు కూడా సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు,సిఐటియు నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, టీబీజీకే నాయకులు నాగెల్లి వెంకట్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఏ చంద్రం, టి యు సి ఐ నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి,కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు జి వెంకటేశ్వర్లు, వెలగపల్లి జాన్,గద్దల శ్రీనివాస్, అంగోత్ మంగీలాల్, వీరభద్రం, సిపిఐ నాయకులు దుగ్యాల సుధాకర్, రాజబాబు, మహిళా సంఘం నాయకులు మున్నా లక్ష్మీకుమారి, కాంట్రాక్ట్ కార్మికులు ఇమామ్ బి, బత్తుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



మండల పరిధిలోని జానంపేట గ్రామపంచాయతీ కొత్తగుంపు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ అంతరాయాలు, లోవోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. తమ సమస్యను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కొత్తగుంపు గ్రామాన్ని టౌన్ ఫీడర్ కు మార్పడంతో విద్యుత్ సరఫరా స్థిరంగా కొనసాగుతోంది. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏఎల్ఎం మురళి శ్రీకారం చుట్టగా, విద్యుత్ శాఖ అధికారులు సాంకేతిక మార్పులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, పొనుగోటి చందర్ రావు, ఆవుల సునీల్, జరుపుల రాము, అత్తి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, గ్రామస్తులు కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి,వనజీవి రామయ్య విగ్రహాల ఆవిష్కరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:**

సీతారామపురం గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు, మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ తన తల్లిదండ్రులు చెరుకుపల్లి సంగయ్య, మహాలక్ష్మి పేరు మీద ఆరిషా రోష్ని వృద్ధాశ్రమ స్థాపకురాలు చే సరస్వతి దేవి విగ్రహాన్ని,మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు గురజాల శ్రీనివాస ప్రజాపతి చే వనజీవి రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ మాట్లాడుతూ తనకు చదువు పట్ల ఉన్న మక్కువతోనే ప్రతి ఒక విద్యార్థికి సరస్వతి కటాక్షం కలిగి ఉండాలని కోరుకుంటూ, తనకు చేతనైనంత సమాజ సేవ, చేయాలనే దృక్పథంతో, కొన్ని స్కూళ్లలో ఇదివరకే సరస్వతి విగ్రహాలు ప్రతిష్టాపించడం జరిగిందన్నారు. ఈ సంస్థలో సభ్యురాలుగా ఉంటూ కులమతాలకు అతీతంగా ఆరిషా రోషిని వృద్ధాశ్రమాన్ని స్థాపించి వృద్ధులకు సేవ చేస్తున్న షహనాజ్ బేగం అర్హురాలిగా భావించి వారి చేతుల మీదగా



సరస్వతి విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానించామన్నారు. ప్రకృతి విలువ ప్రజలకు తెలియజేసిన వనజీవి రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించటం చాలా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి జడ్పీహెచ్ఎం రాయ మేరి శ్రీ, వనజీవ రామయ్య గారి సతీమణి జానకమ్మ, బీరం సుధాకర్ గంగాధర వీరయ్య లక్ష్మణ్ వీర భోగ వసంతరాయులు యాల్లాద్రి ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తంబిశెట్టి సాంబశివరావు, మహాలక్ష్మి గాయని జ్యోతి, అనిత, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి

**- ఎంపిడివో వెంకటేశ్వరరావు**

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**

మండల పరిధిలో గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఎంపిడివో కార్యాలయంలో ఆయన కార్యదర్శులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో బాబు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధం, వీధి దీపాలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు కావాలంటే గ్రామ స్థాయిలో సమర్థమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల సమస్యలను నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, అభివృద్ధి నిధుల వినియోగం వంటి విషయాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నోపా క్యాలెండర్ ఆవిష్కరణ

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 12:**

నాయి బ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(నోపా) 2026 క్యాలెండర్ ను గురువారం అశ్వాపురం నందు ఆవిష్కరించారు. అశ్వాపురం మండల కమిటీ అధ్యక్షుడు మాదుగుల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి దయానంద్, భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవెల్లి వెంకటేశ్వరరావు హాజరై ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నోపా ఆధ్వర్యంలో విద్యా ఉద్యోగ తదితర రంగాలలో మంచి ప్రతిభను ఘనపరిచిన నాయి బ్రాహ్మణ సంఘీయులైన పేదవారికి ఆర్థికంగా చేయూతను అందిస్తూ ప్రోత్సహిస్తున్న నోపా అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నోపా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళుటకు అహర్నిశలు కృషి చేస్తున్న లింగంపల్లి దయానంద్ కు మండల కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్వాపురం పట్టణ అధ్యక్షులు లింగంపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహ సంబంధాలకి క్రీడలు ప్రతీకలు

**- అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ**

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 12 :**



తుమ్మలచెరువు గ్రామంలో అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాటి ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్లో గురువారం అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ ముగింపు వేడుకల్లో బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి స్నేహ సంబంధాలకి ప్రతీకలని వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి ఒకటో తారీకు ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొన్నాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన రామవరం జట్టు 10 ఓవర్లకు 80 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన తుమ్మలచెరువు జట్టు 9 ఓవర్లలో 81 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమతిని నరేష్ దయాగ్నోస్టిక్ సెంటర్ సున్నం నరేష్, రెండవ బహుమతి తుమ్మలచెరువు వాస్తవ్యులు కొత్తగూడెం హెడ్ కానిస్టేబుల్ ఇర్పా ప్రభాకర్, మూడవ బహుమతి ని సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సోడే హనుమంతరావు సంబంధిత ప్రైజ్ మనీ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆకారపు మణిధర్, సర్పంచ్ ఎట్టి నరేష్, నిర్వాహకులు కాలం అజయ్ ప్రకాష్, ప్రవీణ్, సోడే అనిల్, తాటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న మణుగూరులో ఎంబీసీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 12:ఈ నెల 15న మణుగూరు బాస్కెట్‌బాల్ క్లబ్ (ఎంబీసీ) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీ వీ కాలనీ లోని భద్రాద్రి స్టేడియం సీ ఈ ఆర్ క్లబ్ వద్ద నిర్వహించబడుతున్న ఎంబీసీ ఫ్రెండ్లీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ప్రచారం పత్రాన్ని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించేందుకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ కుమార్ , 10 వ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో సార్వత్రిక సమ్మె విజయవంతం

**- లేబర్ కోడ్‌ల రద్దు వరకు పోరాటం ఆపేది లేదు**

**- కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక సంఘాల గర్జన**

**ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**





కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఇల్లందు ఏరియాలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె సంపూర్ణంగా విజయవంతమైంది. అన్ని రంగాల కార్మికులు స్వచ్ఛందంగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనడంతో ఇల్లందు పట్టణం పోరాట గడ్డను తలపించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో, కార్మిక సంఘాలు సిఐటియు కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి.హక్కుల హరణే కేంద్రం లక్ష ్యం, నేతల ధ్వజంఈ నిరసనలో కార్యక్రమంలో ఐఎన్‌టియుసి, ఏఐటీయూసీ, సిఐటియు , టియుసిఐ , బిఆర్‌టియు , ఐఎఫ్‌టియు సంఘాల అగ్రనేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. కార్మిక వర్గం దశాబ్దాల కాలం పాటు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కూలదోసి, వాటిని కేవలం 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఏప్రిల్ 1 నుండి అమలు చేయబోతున్న ఈ కొత్త కోడ్‌ల వల్ల సమ్మె చేసే హక్కు, సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు మృగ్యమవుతాయి.కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారు సామాన్య కార్మికుడి పొట్టకొట్టి, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకే ఈ సంస్కరణలు తెచ్చారని మండిపడ్డారు. బోనస్, పిఎఫ్ , ఇఎస్ఐ వంటి కనీసౌకర్యాలు రద్దవుతాయని, పనిగంటలు పెంచి వెట్టిచాకిరీ చేయించుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త చట్టాలతో కార్మిక శాఖ అధికారులు కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోతారని, కార్మికులకు అండగా నిలిచే వ్యవస్థలు నిర్వీర్యమవుతాయని హెచ్చరించారు.ఐక్యపోరాటానికి పిలుపు"లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు విశ్రమించేది లేదు" అని నాయకులు ముక్తకంఠంతో చాటిచెప్పారు. కార్మిక లోకం ఐక్యంగా ఉండి తమ ఉపాధి భద్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు జే. వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, ఎస్ ఏ.నబి, కొక్కు సారంగపాణి, ఎస్.కె. యాకూబ్ షావలి, జాఫర్ హుస్సేన్, బానోత్ రామ్ సింగ్, గోచికొండ సత్యనారాయణ, ఎస్.కె మహబూబ్, దేవరకొండ శంకర్, బాస శ్రీనివాస్ మరియు ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడకండి..

**- అప్రమత్తత తప్పనిసరి!**

**- మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సహకరించండి**

**- ఇల్లందు డిఎస్పి యు.వెంకన్న బాబు**

**ఇల్లందు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**



ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి యు. వెంకన్న బాబు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఏపీకే ఫైల్స్‌తో ప్రమాదం.. హనీ ట్రాప్ పట్ల జాగ్రత్త!ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, వాట్సాప్ గ్రూపుల్లో గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని సూచించారు. పొరపాటున వాటిని క్లిక్ చేస్తే మీ ఫోన్ నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడమే కాకుండా, బ్యాంక్ అకౌంట్లలోని సొమ్ము కూడా మాయమయ్యే ప్రమాదం ఉందన్నారు.ఇటీవల కాలంలో ఖహనీ ట్రాప్ఖ కేసులు పెరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. రికార్డ్ చేసిన వీడియోలతో బ్లాక్ మెయిల్ చేసే ముఠాలు ఉన్నాయని గుర్తు చేశారు.కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రమున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని డిఎస్పి విజ్ఞప్తి చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత: బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉంటుందని, ఆ దృశ్యాలను డిఎస్పి కార్యాలయంలో డిస్‌ప్లే చేస్తున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌కు అభ్యర్థుల సంతకాలతో కూడిన స్టిక్కర్లను అతికించామని, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుకౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 143 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని డిఎస్పి తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని ఆదేశించారు. ముఖ్యంగా డీజే సౌండ్ సిస్టమ్స్, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉందని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీఐ తాటిపాముల సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శివాలయ భక్తులకు ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మర్కోడు గ్రామంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా శివాలయ సన్నిధిలో ప్రాంగణంలో నూతన పాలకవర్గం పంచాయతీ సర్పంచ్ సుతారి రామాదేవి ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ మండల మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రాంగణంలో మట్టితోలకాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తారీఖున శివరాత్రి పండుగకు జాగారం చేసే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మర్కోడు శివాలయ సన్నిధానంలోనే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జాగారం చేసే భక్తులకు మహిళలకు ఆ శివరాత్రి సన్నిధానంలో పండ్లు పలహారాలు అన్ని ఏర్పాట్లు నూతన పాలకవర్గం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తుందని శివాలయం జాగారం చేసే ప్రతి ఒక్క భక్తులు మహిళలు ఈ మహా పండగకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ విజయవంతంతో ప్రతి ఏటా ఆ శివాలయ సన్నిధిలో పెద్ద మహా జాతరగా ఏర్పాటు జరగాలని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉంటే అంగరంగ వైభవంగా మహా శివుడి పండుగకు పెద్ద జాతరగా ఏర్పాటు చేసే విధంగా ఈ సన్నిధానంలో అభివృద్ధి పనులు గుడి నిర్మాణ పనులు ఏర్పాటు చేసే విధంగా నూతన పాలకవర్గం ముందు ఉంటుందని వారికి ప్రతి ఒక్కళ్ళు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కెక్కెర్ల సునీత రామారావు ఇరప నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గ్రంథాలయానికి గడియారం అందజేత

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**




జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉంటున్న వై సారయ్య గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని టెట్ క్వాలిఫై అయిన సందర్భంగా వెయ్యి రూపాయల విలువ చేసే గోడ గడియారం వితరణగా అందించారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కే. కరుణకుమారి లకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణిమృదుల ఆధ్వర్యంలో ఇలా బహుమతులు వితరణదాతలు రావటం చాలా సంతోషంగా ఉందని కష్టపడి చదివిన వారికి ఫలితం తప్పకుండా ఉంటుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకొని ఉన్నత స్థానంలో ఉండాలని ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు తెలియజేశారు.

# ఎస్పీ రోహిత్ రాజు కు మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

**- ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, పాలక మండలి సభ్యులు**

**అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని. పరమశివుని కళ్యాణమహోత్సవ ఆహ్వాన పత్రికను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) బిరుదరాజు రోహిత్ రాజు కు శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు. పాలక మండలి సభ్యులుతో కలిసి గురువారం అందజేశారు. అన్నపురెడ్డిపల్లిలోని శైవ పవిత్రక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (శివాలయం) దేవస్థానంలో ఫిబ్రవరి 14 నుండి 16 వరకు జరిగే స్వామి ఉత్సవ కార్యక్రమాల్లో ఎస్పీ రోహిత్ రాజు పాల్గొనాలని.ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆహ్వాన కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహణాధికారి పాకాల వెంకటరమణ, పాలకమండలి సభ్యులు బోయినపల్లి వెంకటేశ్వరరావు, గుజ్జ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ రుక్మిణి

**ఆళ్లపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** పాతూరు గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం పంచాయతీ సర్పంచ్ ఈసం రుక్మిణి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో గురువారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో ఉన్నటువంటి అభివృద్ధి పనులు గత అధికారులు పాలనలో కుంటు పడటంతో గ్రామాలలో మిషన్ భగీరథ లీకేజీలు గ్రామాలలో ఉన్నటువంటి బోర్లను పరిశీలించి సంబంధిత అధికారులతో తో మాట్లాడి తక్షణమే మరమ్మత్తులు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని వారన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలపై ప్రజలు ప్రతి ఒక్క సమస్యను గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకురావాలని నూతన పాలకవర్గం అభివృద్ధి పనులుకు ముందంజ ఉంటుందని ప్రజలందరూ సహకరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## ఢిల్లీ సిఎం పేసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన తుమ్మల

**రాష్ట్రానికి అదనపు యూరియా, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్‌పై కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆదేశాలు**

*దమ్మపేట, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్రానికి అదనపు యూరియా, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్‌పై ఢిల్లీ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎం పేసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీలో ఉన్న సీఎం పేసి అధికారులతో ఫోన్‌లో పలు అంశాలపై మాట్లాడారు. ఈ



సందర్భంగా రాష్ట్రంలో ఈ సీజన్‌లో వరి, మొక్కజొన్న సాగు అధికంగా ఉన్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన యూరియాతో పాటు అదనంగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని, అదేవిధంగా కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనుమతుల విషయంపై కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడుని కూడా కలిసి వినతి పత్రం అందజేయాలని, కొత్తగూడెం జిల్లాలో అనువైన ప్రదేశం ఉన్న దృష్ట్యా ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేషీ అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖలో ఉన్న పలు పెండింగ్ సమస్యలను కేంద్రం పరిష్కారం అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అధికారులను మంత్రి తుమ్మల ఫోన్‌లో ఆదేశించారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి వెండి పూల దండ వితరణ

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారికి ఆంధ్రాకి చెందిన భక్తులు



గురువారం వెండి పూలదండను వితరణగా అందజేశారు. ఆంధ్రాలోని కుక్కునూరుకు చెందిన పుప్పాల సురేష్!!వరలక్ష్మి దంపతులు రూ.1.50లక్షల విలువ చేసే వెండి పూల దండను ఆలయ కమిటీ చైర్మన్ నరాల శ్రీనివాసరావు సమక్షంలో ఆలయంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు దంపతులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మవారిపై నమ్మకంతో వెండి దండ ఇవ్వడం పట్ల గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు దంపతులను అభినందించారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి**

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన ర్యాలీ**

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):*
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నూతన విత్తన చట్టం విద్యుత్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, ఉపాధి హమిచట్టాన్ని పునరుద్ధరించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సిటియు ఆధ్వర్యంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం కట్టా రాధా అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా నాయకులు కే పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం ప్రకారం ఇతర దేశాల నుంచి విత్తనాలు దిగుమతి చేసుకోవడం వల్ల వ్యవసాయం పెను భారమై వినియోగదారులపై విపరీతమైన బారాలు పడతాయని, విద్యుత్ చట్టం ప్రకారం కరెంట్ బిల్లులు విపరీతంగా పెరుగుతాయని అన్నారు. అనంతరం సిటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఆనాడు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించిన చట్టాలను మార్చివేసే పారిశ్రామికవేత్తలను సంతృప్తి పరచడానికే కార్మికోడ్‌లు తెచ్చారని, కార్మిక కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిరంజీవి, సిఐటియు మండల నాయకులు ఏసు, వినోద్, సుభాని, సీత, కృష్ణవేణి, వెంకటరమణ, రాజేశ్వరి, నాగమణి, భారతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## వెంగన్నపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

*తల్లాడ, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త*
పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ



శిబిరాన్ని గ్రామ పెద్దలు అనుమోలు బుద్ధి సాగర్, మండేపూడి సూరయ్య, తొండపు ఆంజనేయులు, దీవెల రామకృష్ణ, తొండపు అప్పారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు టి. వెంకటేశ్వర్లు, వి. దాసు, ఆర్. లక్ష్మణరావు, జి. రమేష్, డి. వెంకటేశ్వర్లు, డి. తిరుపతిరావు, వి. సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది టి. నాగరాజు, ఏడుకొండలు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శివకృష్ణ పాల్గొన్నారు.

## అద్దంకి సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*తల్లాడ, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త*
ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఓ దిన పత్రిక విలేకరి అద్దంకి సురేష్ కుటుంబాన్ని టియూడబ్ల్యు (ఐజేయూ) మండల కమిటీ అండగా నిలిచింది. గురువారం దశదిన కర్మ సందర్భంగా రూ. 20 వేలను సురేష్ సతీమణికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ ఇద్దరు కుమారులకు యూనివర్సల్ పాఠశాలలో కరస్పాండెంట్ అయిన జర్నలిస్టు టికె. ప్రసన్నన్ ఉచితంగా బోధిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు టికె. ప్రసన్నన్, అధ్యక్ష కార్యదర్శులు ఎండి. బహదూర్, డి. సీతారాములు, దాసరి శ్రీనివాసరావు, గొర్ల బాబూరావు, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, వేము విజయ్,పగిడిపల్లి వెంకటేశ్వర్లు (లాజరు), నారపోగు ప్రసాద్, గొల్లమండల ప్రేమ్‌కుమార్, గొర్ల నరసింహారావు, కాంపాటి రవి, బోనాసి శ్రీనివాసరావు, రేగళ్ళ శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.






## కార్మిక సంఘాల నిరసన

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త :*
సార్వత్రిక సమ్మెలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని పట్టణంలో రైతు, కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు దమ్మపేటలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జయలక్ష్మి థియేటర్ వద్ద నుంచి దమ్మపేట బస్టాండ్ వరకు జరిగిన ప్రదర్శన అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, సిపిఐ ఎం




పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ ,సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు మాట్లాడుతూ నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేబర్ కోడ్, విద్యుత్ సవరణ చట్టాన్ని, నూతన విత్తన చట్టాన్ని, వివిజి రాంజీ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ :26000/కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ సార్వభౌమ అధికారాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కి తాకట్టు పెట్టారని విమర్శించారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. 29 కోడ్ లను రద్దుచేసి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం రద్దయి 12 గంటల విధాన అమలులోకి వస్తుందని చర్యవల్ల కార్పొరేట్లకు లాభం చేకూరుతుందని సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు సిహెచ్ బ్రహ్మయ్య, మోరంపూడి కేశవరావు, రావుల శోభన్ బాబు, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు పందూరి వీరబాబు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు తోడెం దుర్గక్క, వెంకటేష్, సున్నం జగన్ ,రామారావు ,పూజల సంజీవరావు, కాక వెంకటేష్, నగేష్ నాగేశ్వరరావు, గొర్రెపాటి బసవయ్య పాల్గొన్నారు.

## తల్లాడలో సమ్మె విజయవంతం

*తల్లాడ, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త*
కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఉన్న నాలుగు చట్టాలను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తల్లాడలో సీఐటియు, ఐఎఫ్‌టీయూ, కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా నాయకులు ఎర్రజెండాలు పట్టుకుని నినాదాలు చేసుకుంటూ బ్యాంక్‌లను మూసివేశారు. ఈ సందర్భంగా మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదినేని నరసింహారావు, తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, షేక్ లాల్‌మియా, డి. శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి క్రికెట్ లో యువత ప్రతిభ చూపాలి

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

కారేపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

గ్రామీణ స్థాయి క్రీడాకారులు నైపుణ్యం సాధించి జాతీయస్థాయి క్రికెట్ లో తమ ప్రతిభను కనబరచాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సింగరేణి మండలం తొడితల గూడెం గ్రామ పంచాయితి లో స్థానిక యువత,సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్ అధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్థాయి తొడితలగూడెం ప్రీమియర్ లీగ్



క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ప్రధానోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైవిజయం సాధించిన కారేపల్లి ,రన్నర్ గా నిలిచిన తొడితల గూడెం టీమ్స్ కు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నేడు జాతీయస్థాయిలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను చాటిస్తూ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు విద్య తోపాటు ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొంటూ గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ ప్రియంకా కుమార్,మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్,ఇల్లందు నాయకులు రామ చంద్రు,స్థానిక గ్రామ పంచాయితి పాలకవర్గం,యువత తదితరులు పాల్గొన్నారు

# కామేపల్లి లో భారీ ర్యాలీ, ధర్నా సార్వత్రిక సమ్మె విజయవంతం

కామేపల్లి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):

కామేపల్లి లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె విజయ వంతం అయింది.కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వా డీ టీచర్లు,మధ్యాహ్న భోజనం వర్కర్లు,ఆ శా వర్కర్లు,బిల్డింగ్ వర్కర్లు,గ్రామ పంచా యతీ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కూడా నిర్వ హించారు.అనంతరం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ,రైతు సంఘం జిల్లా నాయకులు వింజం నాగభూషణం,సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ దేశంలో రాచరిక పాలన కొనసాగించేందుకు మోడీ ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలు,కార్మిక వర్గా నికి పేద ప్రజలను నట్టేట ముంచే నిర్ణ యాలను తక్షణమే ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత కోడ్ లను అ మలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, అడప ఉపేందర్,మధ్యాహ్న భోజన వర్క ర్స్ యూనియన్ నాయకులు సుగుణ,జ యమ్మ,అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి దుగ్గి పాపారాణి,స్వరూప,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొర్ర నీల,హట్కార్ బుజ్జి,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరాటీ నాగేశ్వరరావు, ఎస్.శేషయ్య,బిల్డింగ్ వర్క ర్స్ నాయకులు రమణ,ఉపేందర్, శాంత య్య,పద్మ,ఉష,పుష్ప,మణి,అన్ని రంగాల కార్మికులు,ప్రతినిధులు పాల్గొన్నారు.



# కామేపల్లి లో సంత్ సేవలాల్ మహారాజ్ రథయాత్రకు అపూర్వ స్వాగతం

## ఆంగోత్ రమేష్ సాధు, నందు సాధుసారధ్యంలో సర్పంచ్ లు, గిరిజనులుపూజలు, ఊరేగింపు

కామేపల్లి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భూక్యా భంగి సారధ్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్క రించుకొని నిర్వహి





స్తున్న సేవాలాల్ మహా రాజ్ రథయాత్రకు మండల కేంద్రమైన కామేపల్లి లో గురువారం అపూర్వ స్వాగ తం పలికారు.ఆంగోత్ రమేష్ సాధు, నందు సాధు,కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి సారధ్యంలో స్వాగతం పలికారు. గ్రామ పురవీధుల్లో సాంప్రదాయ బద్దంగా ఊరేగించారు.భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అజ్మీర ఆ చిన్న,మాజీ సర్పంచ్ లు అజ్మీర హరి నాయక్,జర్పల రామారా వు,గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, అజ్మీర భద్రు నా యక్, గ్రామ పెద్దలు,మహిళలు భారీగా పాల్గొన్నారు.

# తెలగారంలో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమం

తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని తెలగారం గ్రామంలో తల్లాడ ఏటిఈ ఎన్. సతీష్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏఈ రాయల ప్రసాద్, తెలగారం గ్రామ సర్పంచ్ కాకోజీ, గ్రామ ప్రజలు, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖ వ్యాపారవేత్తలు

తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



మేడారం జాతర సందర్భంగా తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మేడారం సమ్మక్క సారలమ్మలను తల్లాడ, వైరా, ఖమ్మం పట్టణాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి వెంకటేశ్వరరావు, పెనుగొండ రామారావు, బండారు శ్రీనివాసరావు, దొబ్బల శ్రీను పాల్గొన్నారు.




# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

వైరా టౌన్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన వైరా బస్టాండ్ నుండి వైరా మండలం స్నానాల లక్ష్మీ పురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక



ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీ(ఆదివారం )తెల్లవారుజామున ఉదయం 3:00 గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని ఆదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా స్నానాల లక్ష్మీ పురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదావకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.భక్తులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

# అక్రిడేషన్ ఉన్నవారికి మాత్రమే కౌంటింగ్ హాల్ లోకి అనుమతి

## వైరా మున్సిపల్ కమీషనర్ యు గురులింగం

వైరా టౌన్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయని అందుకు సహకరించిన అధికారులు,సిబ్బంది, పోలీస్ అధికారులకు మున్సిపల్ కమీషనర్ యు గురులింగం ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జరగనున్న ఎన్నికల లెక్కింపు స్థానిక పశువైద్యశాల ఉన్న రైతు శిక్షణా కేంద్రం లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఫలితాలను ,అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు మీడియా పాయింట్ వద్ద ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ హాల్ లోకి అనుమతి ఇస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. మొత్తం 20 వార్డుల లెక్కింపు రెండు రౌండ్లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.1నుండి 10 వ వార్డు వరకు మొదటి రౌండ్ ,11నుండి 20 వ వార్డు వరకు రెండవ రౌండ్ గా ఉంటుందని తెలిపారు. మొత్తం 10 టేబుల్స్ ఏర్పాటు చేశామని, ఒక్కో టేబుల్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,సూపర్వైజర్,మరొకరు నలుగురు ఉంటారని కమీషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రతి టేబుల్ కు సి సి కెమేరాలు ,స్ట్రాంగ్ రూమ్ కు మూడు సి సి కెమేరాలు అమర్చినట్లు మొత్తం 18సి సి కెమేరాలు అమర్చినట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని వైరా ఎస్ ఐ రామారావు ను కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి,అతని ఏజెంట్ ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి నుండి పొందిన ఐ డి కార్డు ద్వారా మాత్రమే లోపలకు రావాల్సి ఉంటుందని కమీషనర్ తెలిపారు.



## మహాశివరాత్రికి నీలాద్రికి 25 ప్రత్యేక బస్సులు

### - ఆర్టీసీ డి.ఎం.లక్ష్మీనారాయణ...

**సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి సందర్భంగా నీలాద్రీశ్వరుని ఆలయానికి సత్తుపల్లి డిపో నుండి ఆదివారం 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీ నారాయణ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సత్తుపల్లి డిపో నుండి నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిఎం గురువారం పత్రికలకు తెలిపారు. సత్తుపల్లి నుండి పెద్దలకు 50 రూపాయలు పిల్లలకు 30 రూపాయలు చార్జీగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వి ఎం బంజర నుండి కూడా నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడిపే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆయన



ఈ సందర్భంగా తెలిపారు. వీటితోపాటు సత్తుపల్లి నుండి అన్నపురెడ్డిపల్లి శివాలయానికి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 15 ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. భక్తుల రద్దీను బట్టి మరికొన్ని అదనపు సర్వీసులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డి ఎం భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.




## సత్తుపల్లి ఏరియా సూపరిండెంట్‌గా డాక్టర్ సురేష్ నారాయణ...

**సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ గా డాక్టర్ బి సురేష్ నారాయణను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఏరియా సూపరిండెంట్ గా డాక్టర్ బి సురేష్ నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇదే హాస్పటల్లో ఎండి జనరల్ మెడిసిన్ గా విధులు నిర్వహిస్తున్నారు. గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి2001,2007,2008, నుండి 2011 వరకు చేవెళ్లలో, 2011 నుండి 2015 జూన్ వరకు సిహెచ్సి నేలకొండపల్లిలో, మెడికల్ ఆఫీసర్గా, 2015 జూలై టు 2018 జూన్ వరకు ఉస్మానియా మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో జనరల్ మెడిసిన్ గా, 2018 జూలై నుండి 2022 ఫిబ్రవరి వరకు మెడికల్ ఆఫీసర్గా, నేలకొండపల్లి, కూసుమంచి ప్రైమరీ హాస్పటల్లో ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై సిహెచ్ కోదాడ కి వెళ్లి 2022 మార్చి టు 2023 డిసెంబర్ 27 వరకు విధులు నిర్వహిస్తూ పదోన్నత మీద సత్తుపల్లి ఏరియా హాస్పిటల్కు 28డిసెంబర్ 2023 వచ్చారు. ఇది నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తూ వస్తున్న డాక్టర్ సురేష్ నారాయణ ను ఉన్నతాధికారులు సత్తుపల్లి ఏరియా సూపరిండెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగావిధుల్లో జాయిన్ అయినా సూపర్డెంట్ డాక్టర్ సురేష్ నారాయణ కు ఏరియా హాస్పిటల్ లోని వైద్యాధికారులు, పలువురుహాస్పటల్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ఏరియా సూపరిడెంట్ గా విధులు నిర్వహించిన డాక్టర్ కె వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందటంతో ఈ కాళీ ఏర్పడింది.

## పెనుబల్లిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**పెనుబల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీ కార్మికుల, నడ్డి విరిచే సంస్కరణలు వ్యతిరేకిస్తూ గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె పెనుబల్లి మండల కేంద్రంలో విజయవంతం అయింది. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్, వివిధ కార్మిక సంఘాల నాయకత్వాన పెనుబల్లి మండల కేంద్రం వి. ఎం. బంజర్ సెంటర్ లో భారీ ప్రదర్శన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరపతి రావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ, కార్మికులను నష్టం చేసే చట్టాలను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ చట్టాల వెనక్కి తీసుకోవాలని, విద్యుత్ సంస్కరణ బిల్లును, వికాసిత్ భారత్ జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, కార్పొరేట్లకు అనుకూల అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని, 2025 విద్యుత్ సంస్కరణలు చట్టాన్ని రద్దు పరచాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందని, ఇన్సూరెన్స్ రంగాల్లో 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం, ఇన్సూరెన్స్ రంగాన్ని విదేశీ బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పటమేనని, ప్రజల ఆరోగ్యాలను, పర్యావరణాన్ని నష్టప రిచే అను బిల్లును వెనక్కి తీసుకోవాలని, నరేంద్ర మోడీ కేంద్రాల్లో తీసుకొచ్చిన ఈ సంస్కరణ తక్షణమే ఒకసారి ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా సాగుతున్న సమ్మెను ఈరోజు భారతదేశ వ్యాప్తంగా 40 కోట్ల మంది కార్మిక, ఉద్యోగ, రైతాంగ వ్యవసాయ కూలీలు పాల్గొనటం విశేషమని ఆయన అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బీరెల్లి లాజర్ మాట్లాడుతూ లేబర్ కోడ్ల కుదించటం నాలుగు లేబర్ కోడ్ల తీసుకురాటం కార్మిక వర్గానికి సామాజిక భద్రత లేకుండా




చేస్తుందని, పెట్టుబడుదారులకి కార్పొరేట్లకు వేడుకలు చేసే చట్టాలు చేసిందని కేంద్రం ఆయన అన్నారు, మండల రైతు సంఘం అధ్యక్షులు చిట్టి మొదలు కృష్ణ, నల్లమల్ల అరుణ్ ప్రతాప్ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు సకాలంలో అందించకుండా, ఎరువులు పురుగు మందులకు విపరీతంగా ధరల పెంచటం, యూరియా కొత్త యాప్ ఏర్పాటు చేయటం వల్ల రైతుల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ వికాసిత్ జిరాంజీ పేరు మీద చట్టాన్ని మార్చి మహాత్మా గాంధీ పేరు లేకుండా చేయటం శోచనీయమని, పేద వ్యవసాయ కూలీల కోసం ఆనాడు చేసిన చట్టాన్ని తుంగలో తొక్కటం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చలమాల నరసింహారావు, తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, అనపరెడ్డి లక్ష్మయ్య, గుజ్జా వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ సంఘం నాయకులు కొప్పుల గోవిందరావు, దొంతు మాధవరావు, చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు జి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రంగయ్య, చెన్నారావు, టియుసిఐ నాయకులు పుల్లయ్య, భూక్య ప్రసాద్, మీదే చెన్నారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో వార్డులు వారీగా పోలైన ఓట్లు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డుల్లోని బుధవారం జరిగిన పోలింగ్ లో 28,830 ఓటర్ల గాను 22,434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.81 శాతం పోలింగ్ నమోదయింది. వార్డుల వారీగా పోలైన ఓట్లు ఈ విధంగా ఉన్నాయి ఒకటో వార్డులో 1131 ఓట్లు గాను 841 ఓట్లు పోల్ కాగా74.36 శాతం, రెండో వార్డ్ లో 13 83 ఓట్లు గాను, 1050 ఓట్లు పోలయ్యాయి, 75.92 శాతం మూడో వార్డులో 1286 ఓట్లు గాను 10 54 ఓట్లు పోల్, 81.96 శాతం , నాలుగో వార్డ్ లో 11 93 ఓట్లు గాను, 907 ఓట్లు పోల్ కాగా 76.3 శాతం, ఐదో వార్డ్ లో 11 67 ఓట్లు కాగా 911 పోల్ కాగా, 78.6 , ఆరో వార్డులో 10 26 ఓట్లు గాను 865 పోల్ 84.31 , ఏడో వార్డులో 1250 ఓట్లు గాను1083 ఓట్లు పోల్, 86.64శాతం, ఎనిమిదవ వార్డులో 1119 ఓట్లు గాను 958 ఓట్లు పోల్ కాగా, 85.61 శాతం, తొమ్మిదవ వార్డులో 1274 ఓట్లు గాను 1026 ఓట్లు పోల్ ,80.53 శాతం, పదో వార్డులో 1197 ఓట్లు గాను 1025 ఓట్లు పోల్, 85.63 , 11వ వార్డులో 1028 ఓట్ల గాను 869 పోలయ్యాయి, 84. 53 , 12వ వార్డులో 1463 ఓట్లు గాను 1104 ఓట్లు పోల్ గాక 75.46 , 13వ వార్డులో 2387 ఓట్లు గాను 1794 ఓట్లు పోల్ 75.16 , 14 వార్డులో 1524 ఓట్లు గాను 1232 ఓట్లు పోల్ గాక 80. 84 , 15వ వార్డులో 1352 ఓట్లు గాను 967 ఓట్లు పోల్ 71.52 శాతం, 16వ వార్డులో 1221 ఓట్లు గాను922 ఓట్లు పోల్ 75.51 శాతం, 17వ వార్డులో 1288 ఓట్లు గాను1040 ఓట్లు పోల్ 80. 75 , 18వ వార్డులో 1125 ఓట్లు గాను 851 ఓట్లు పోల్ 75. 64 శాతం, 19వ వార్డులో 1177 ఓట్లు గాను 850 పోల్ గాక 72. 10 శాతం, 20వ వార్డులో 1006 ఓట్లు గాను780 ఓట్లు పోల్ 77.53 , 21వ వార్డు లో 1140 ఓట్లు గాను 853 పోల్ కాగా 74. 82 , 22వ వార్డు లో 929 ఓట్లు గాను653 ఓట్లు పోల్ 70.29 శాతం, 23వ వార్డులో 1164 ఓట్లు కాగా 799 ఓట్లు పోల్ 68. 64 ఓట్లు పోలయ్యాయి. ఏడో వార్డులో అత్యధికంగా 86.64 పోల్ కాగా, అతి స్వల్పంగా 23వ వార్డులో 68.64 ఓట్లు పోలయ్యాయి.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..

### - మద్యం దుకాణాలు బంద్: పోలీస్ కమిషనర్

**కల్లూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైకులు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టుకోవడం,టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల



నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కల్లూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కల్లూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు సభలు, సమావేశాలు, ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించారు నాలుగు కార్మిక కోడులు అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు గురువారం పోరుబాట పట్టారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు వ్యవసాయ రంగానికి హాని కలిగించేందుకు తీసుకొచ్చే విధానాలను చట్టాలను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వాటి రద్దుకు సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. ఏకపక్ష నిర్ణయాలతో సర్కారు దూకుడుని అడ్డుకుంటామని వేము రాంబాబు అన్నారు పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ,ప్రతి నెల 26,000 వేతనాలు అందించాలని, ఐకెపి వివో ఏ లు, పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజనం కార్మికులు ,పాఠశాల స్వీపర్లు ,ఆసుపత్రి కార్మికులు, ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్ రావు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్ కార్యదర్శి మల్లేష్ వివో ఏల సంఘం నాయకులు కృష్ణవేణి మధ్యాహ్న భోజన సంఘ నాయకులు వెంకటలక్ష్మి ఆసుపత్రి కార్మికులు వంశీ తదితరులు పాల్గొన్నారు అనంతరం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు సమావేశం జరిగింది .కెనరా బ్యాంకు కేంద్ర సహకార బ్యాంకు వద్ద ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బందికి మద్దతుగా సమ్మె జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ అసమర్ధ విధానాల పై కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలి

### మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి పిలుపు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న అసమర్ధ విధానాల పై కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, వాటి అనుబంధ సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాలు, ప్రజా




సంఘాలు, రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా గురువారం నేలకొండపల్లి నందు నిర్వహించిన ధర్నా, రాస్తారోకో ఆందోళన విజయవంతమైంది. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు జరిగిన సభలో మండల సిపిఎం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం లోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న సమ్మె హక్కును, కనీస వేతన హక్కును, కనీస వేతన చట్టాలకు తూట్లు పొడిచే 4 కార్మిక కోడ్ లను తీసుకు వచ్చారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సమైక్యంగా ఎదుర్కోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టి.యు.సి.ఐ జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసు, సి.ఐ.టి.యు జిల్లా నాయకులు పగడికత్తుల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, కాశబోయిన అయోధ్య, కె.వి చారి, కాల్వ కోటేశ్వరరావు మారుతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలోని ప్రతివిద్యార్థి చదవాలి.. జడ్పీ సీఈవో దీక్ష రైనా

*కూసుమంచి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :*

పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి చదవాలని, ఈసీఆర్ (ఎవ్రీ చైల్డ్ రీడ్)పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి చదివేలా చూడాలని జడ్పీ సీఈవో దీక్ష రైనా కోరారు. గురువారం కూసుమంచి మండలంలోని జీళ్లచెర్వు, చేగొమ్మ పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత చేగొమ్మ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఈసీఆర్ పై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల పఠనా



సామర్థ్యాన్ని పరీక్షి ంచారు. ఉపాధ్యాయులు పనితీరు మెరుగుప రుచు కోవాలని సూచించారు. సలహాలు, సూచనలు చేశారు. పాఠశాలలను పర్యవేక్షి ంచాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం జీళ్ల చెర్వు పాఠశా లను సందర్శించి విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో రాయల వీరస్వామి, ఎంపీడీవో జశ్వంత్ కుమార్, ఎంపీవో రాజారం, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, దుబ్బారి మైసయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ ను సన్మానించిన వ్యాపార ప్రముఖులు కొత్త రమేష్ దంపతులు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలు పెరుగని పోరాటం చేసి సాధించిన నాటి తెలంగాణ జేఏసీ కన్వీనర్, ప్రస్తుత టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ యం. కోదండరామ్ కు గురువారం నేలకొండపల్లి



నందు స్థానిక వ్యాపార ప్రముఖులు కొత్త రమేష్, శారదాదేవి దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు గోపగాని శంకరరావు, కొత్త రవి, మాదాసు శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## మదర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత దుప్పట్ల పంపిణి.

### మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్.

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మదర్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్లు పంపిణీ చేసినట్లు మధర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి



ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సుబ్లేడు,గోల్ తండా తిరుమలాయపాలెం ఆయా గ్రామాల్లో వృద్ధులకు మదర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్, మదర్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు గండమల్ల ఐసయ్య, ప్రెస్ క్లబ్ కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, పదముత్తు హొజరయ్య, నూక తొట్టి సాల్మన్ రాజు, చారి, కిరణ్, ధరావత్ ఆటో జైత్, కొండమీది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం

### ఏ ఒక్కరితోనో తెలంగాణ రాలేదు

### టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రొఫెసర్ యం.కోదండరామ్ వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

అమరువీరుల త్యాగాల వలననే తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్నామని, ఏ ఒక్కరితోనో తెలంగాణ రాష్ట్రం రాలేదని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ యం.కోదండరామ్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు తెలంగాణ జన సమితి పాలేరు డివిజన్ స్థాయి సదస్సు ఆ పార్టీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. అంతకు ముందు స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరం నందు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ యం. కోదండరామ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత స్థాని పిఎస్ ఆర్ సెంటర్ నందు టీజేఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన తెలంగాణ జన సమితి పాలేరు డివిజన్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథి ప్రొఫెసర్ యం. కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది అమరులైయ్యారని ఆయన తెలిపారు. ఏ ఒక్కరి వలన తెలంగాణ వచ్చిందంటే అది పొరపాటని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల పై దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు కోసం ఉద్యమకారులంతా ఇక్యం కావాల్సి న అవసరం ఉందని ఆయన చెప్పారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉందని అన్నారు. భక్తరామదాసు రాముడి కోసం ఆనాడు తెగించాడని అన్నారు. రామదాసు వారసత్వంతో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు పోరాడినట్లు తెలిపారు. రామదాసు సాంప్రదాయం తోనే తెలంగాణ ప్రజలు నిలదీసి స్వరాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు. అమరువీరులంతా చనిపోయే ముందు కుటుంబాలను గుర్తు చేసుకోలేదని, తెలంగాణ కోసం కొట్లాడి సాధించాలని కన్నీటి తో చెప్పిన మాటలు ఇప్పటికి కన్నీరు తెప్పిస్తున్నాయని అన్నారు. శరీరం కాలుతున్న జై తెలంగాణ నినాదాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల వలన కోట్లాడి సాధించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పై పోరాడినందుకు అనేక కేసులు మా పై పెట్టారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్ట్ లు డిజైన్ లు చేశారని అన్నారు. రాష్ట్రం అంతా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎరువుల. సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రులను కలిసి సమస్యను వివరిస్తానని అన్నారు. ఈజీఎస్ పథకం ను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడు, వెంకటాయపాలెం మండలాలు చేయాలని ప్రభుత్వంను కోరామని తెలిపారు. స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంలో నడుస్తుంటే చారిత్రక ప్రదేశంలో నడిచినట్లు గా ఉందని కోదండరామ్ అన్నారు. అంతకు ముందు భక్త రామదాసు ధ్యాన మందిరం విశిష్టతను గురించి అర్చకులు సౌమిత్రి రమేష్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు పల్లె వినయ్ కుమార్, కొత్త రవి, మాదాసు శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, రవీందర్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతులు ఆర్థికస్వాలంభన సాధించాలి

### మండల పశువైద్యాధికారి డాక్టర్ భువనేష్ కుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్. భువనేష్ కుమార్ వెల్లడించారు. గురువారం మూటాపురం గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిభిరంను ఆ గ్రామ సర్పంచ్ ఏలూరి రామారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు వైద్యులు నిర్వహించారు. లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. పలు పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ భువనేష్ కుమార్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో గోపాలమిత్ర ద్వారా రైతుల ఇంటి వద్ద కు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా పాల దిగుబడితో రైతులు ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. గోపాలమిత్ర వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కుత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు సంతత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మురళీ, గోపాలమిత్రలు వి.నరేష్, నాగరాజు, తాజ్ పాషా పాండురంగయ్య, రవి, రైతులు చావా జగన్, ఏలూరి మురళీ, బాగం నరసింహారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతల ద్వారా భూ గర్భజలాలు పెంచేలా అందరూ కృషి చేయాలి

## జిల్లా జడ్జి జి రాజగోపాల్, జాల సత్యనారాయణ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి

**ఖమ్మం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణం లో ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ గారు కోర్టు ఆవరణలో అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేసి ఇంకుడు గుంత నిర్మాణం కోసం జిల్లా జడ్జి శ్రీ రాజగోపాల్ గారు శ్రీ జాల సత్యనారాయణ, స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది చల్లా కోటయ్య తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ డి రమేష్ కుమార్ విశ్రాంత ఉపసంచాలకులు భూగర్భ జలవనరుల శాఖ, న్యాయమూర్తులు, న్యాయవాదులు, సేవ్




ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ రాజగోపాల్ మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ కోసం స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చల్లా కోటయ్య చేస్తున్న సేవలు నేడు అవసరమైనవి, అమూల్యమైనవి అభినందనీయం అన్నారు. సమాజం స్వచ్ఛంద సేవకులను ఎల్లప్పుడూ ఆదరిస్తుంది అన్నారు. మంచి కార్యక్రమాలకు మా వంతు సహకారం ఉంటుంది అన్నారు. సమాజోద్ధరణ కార్యక్రమాలకు కొంత సమయాన్ని భవిష్యత్ తరాల కోసం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం మరియు వాటి నిర్వహణ పద్ధతులు సాంకేతిక సలహాలు సూచనల కోసం డాక్టర్ జాల సత్యనారాయణ 9989985102, లేదా డాక్టర్ డి రమేష్ కుమార్ 9866631720 చరవాణి ద్వారా సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి దిలీప్ చౌదరి, వెంకట్ గుప్తా, నేరేళ్ల శ్రీనివాస్, కొల్లి సత్యనారాయణ, ఎం నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన కొత్త సిఎండి జ్యోతి బుద్ధ ప్రకాశ్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో కీలక మార్పులు చేపడుతూ.. 2002 బ్యాచ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా గురువారం ఆయన హైదరాబాద్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్, జీఎం లు అందరు కొత్త సీఎండీ కి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఇప్పటివరకు షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ శాఖలో కార్యదర్శిగా సేవలందించిన ఆయనను ఆ బాధ్యతల నుంచి బదిలీ చేస్తూ, రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ రంగ సంస్థైన సింగరేణి నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అదే ఉత్తర్వుల్లో, సింగరేణి సీఎండీగా ఫుల్ అడిషనల్ చార్జ్ నిర్వహిస్తున్న డి. కృష్ణ భాస్కర్ ను ఆ అదనపు బాధ్యతల నుంచి విడుదల చేశారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ పరిపాలనా రంగంలో విస్తృత అనుభవం కలిగిన అధికారి జిల్లా కలెక్టర్‌గా, ఎన్నికల విభాగంలో ఉన్నత బాధ్యతలు, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేశారు. వైద్య విద్యాభ్యాసం కలిగిన అధికారి అయినప్పటికీ, పరిపాలనా సేవల్లో సమర్థుడిగా గుర్తింపు పొందారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై కౌంటింగ్ నిర్వహణ**

**కౌంటింగ్ కేంద్రంలో మూడు స్థాయిల భద్రతా వలయం ఏర్పాటు**

**స్ట్రాంగ్ రూమ్‌లు అభ్యర్థుల సమక్షంలోనే తెరవనున్నారు**

**పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం**

**కౌంటింగ్ కేంద్రం పరిధిలో సెక్షన్ 163బి అమలు**



**పాల్వంచ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కు సూపర్‌వైజర్, అసిస్టెంట్, మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతలో భద్రపరిచామని, కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం, తాగునీరు, పారిశుద్ధం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లు, అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తామని చెప్పారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163బి అమలులో ఉంటుందని, ఐదుగురికిపైగా గుమికూడరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పాక్షి కంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డీఎస్పీ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి

## ఐటీడీఏ పీవో రాహుల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు గురువారం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల చత్తీస్గడ్ రాష్ట్రంకు సరిహద్దునున్న లింగాపురం, రాజ గుంపు జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండకుండా చూసి పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించాలని ఉపాధ్యాయులు ప్రతిరోజు వచ్చేలా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురవాలని మరల ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్సి ఆర్పి క్రమం తప్పకుండా ఉద్దీపకంలోని ప్రతి అంశం ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉన్న జిపిఎస్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి విటల్ బాబు, ఉపాధ్యాయులు ముత్తమ్మ, చరణ్ కుమార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు